

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు గురువారం 02 నవంబర్ 2023 www.navatelangana.com

రేపటి నుంచి..
నామినేషన్ల స్వీకరణ

- ఆర్వో కార్యాలయంలో ఏర్పాట్లు పూర్తి
- కేంద్రాల వద్ద భారీ బందోబస్తు
- అభ్యర్థులు నామినేషన్లు జాగ్రత్తగా నింపాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల గాను ఈ నెల మూడో తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆరోజు అంటే శుక్రవారం నుండి పోటీ చేసే అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఇందుకు గాను ఆయా నియోజకవర్గాలలో రెవెన్యూ కార్యాలయాన్ని రిటర్నింగ్ అధికారి కార్యాలయంగా ఏర్పాటు చేశారు. ఆయా నియోజకవర్గాలకు ఆర్డీఓ జిల్లా జాయింట్ కలెక్టర్లు ఆర్వోలుగా ఎన్నికల కమిషన్ బాధ్యతలు అప్పగించంది. ఈ నేపథ్యంలో నామినేషన్ స్వీకరించే ఆర్ ఓ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. భారీ కేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను దారి మళ్లిస్తున్నారు. కేంద్రాల వద్ద ఉన్న మీటర్ల దూరం వరకు ఎవరు ఉండకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. పోలీసులతోపాటు సిఆర్పిఎఫ్ బలగాలతో బందోబస్తు నిర్వహించనున్నారు. కాగా ఈనెల 3 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 10:30

మిగతా 7లో...



ఎన్నికల నిర్వహణలో ...
పీఓ, ఏపీఓలది కీలకపాత్ర

- కలెక్టర్ హనుమంతు కే జెండగే

నవ తెలంగాణ భువనగిరి రూరల్

ఎన్నికల నిర్వహణలో పీఓ, ఏపీఓల పాత్ర చాలా కీలకమని, ఈవీఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని అనంతారం శివారులో గల వెన్నెల కాలేజీలో భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానం, ఈవీఎం యంత్రాల పనితీరుపై జరిగిన రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందుకోసం ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలకు సంబంధించిన పూర్తి మెటీరియల్ అందించినట్టు తెలిపారు. పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ఈవీఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలన్నారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను పోలింగ్ కేంద్రాల్లో అమర్చడంపై, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రిసైడింగ్

మిగతా 7లో...

బీఆర్ఎస్‌తోనే ప్రజాసంక్షేమం

- బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం
- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

8లో...



ఆలేరులో.. రూ.1.26లక్షల నగదు పట్టివేత

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో మంగళవారం రాత్రి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు రూ.కోటీ 26లక్షలా50వేల నగదును పట్టుకున్నారు. బ్యాంకుకు సంబంధించిన ఏటీఎం నగదుగా అధికారులు చెబుతున్నారు. సరైన పత్రాలు లేకపోవడంతో సీజ్ చేశామని ఏసీపీ శివరాంరెడ్డి, సీఐ సురేందర్ రెడ్డి తెలిపారు. ఎలక్షన్స్ టీం, పోలీసులు ఆ నగదును సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐజీ.వెంకట శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి అభ్యర్థి ఖరారు ఎప్పుడో..!

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం 26 మంది దరఖాస్తు
- టికెట్ కోసం పిడమర్తి రవి, అద్దంకి దయాకర్ ,మోత్కుపల్లి నరసింహులు వడ్డేపల్లి రవి మందుల సామేల్ ఢిల్లీలో తీవ్ర ప్రయత్నాలు

తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విషయంలో రాజకీయం రోజుకో విధంగా మలుపు తిరుగుతుంది. టికెట్ కోసం 26మంది దరఖాస్తు చేసుకున్నారు. ఢిల్లీలో మకాం వేసి టికెక్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.



నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విషయంలో రాజకీయం రోజుకో విధంగా మలుపు తిరుగుతుంది. ఎక్కడ నలుగురు ఉన్నా ఫలానా అభ్యర్థి అయితే తుంగతుర్తిలో కాంగ్రెస్ గెలుస్తుంది అనే చర్చ ప్రతి గ్రామంలోనూ జరుగుతుంది. ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం 26 మంది పోటీ పడుతున్నారు.వీరిలో పోటీ చేసి ఓడిన వారు కొందరు,తుంగతుర్తి నుండి ఒకసారి టీడీపీగా పోటీ చేసి గెలుపొందిన వారు మరొకరు.. పార్టీలో మొదటి నుండి కొనసాగుతున్న వారు మరి కొందరు ఉన్నారు. కొత్తగా టికెట్ ఆశిస్తున్న వారిలో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ వ్యవస్థాపక చైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవి ఉద్యమ సమయంలో పోరాటం చేసి రాష్ట్రవ్యాప్తంగా పేరు సంపాదించారు. విద్యావంతుడే కాక రాజకీయ పరిజ్ఞానం కలిగి ప్రజా సమస్యలపై స్పందించగలరు అనే నమ్మకంతో ప్రజలు ఉన్నారు.

ముఖ్యంగా తుంగతుర్తి నియోజకవర్గంలో గెలుపొందాలంటే మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ,ఎంపీ కోమటిరెడ్డి ఆశీస్సులు తప్పనిసరి ఇవి కూడా ప్రస్తుతం రవికి ఉన్నాయి.మాజీ పీసీసీ ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా పిడమర్తికే సపోర్ట్‌గా ఉన్నారు. నియోజకవర్గంలో ఓటు బ్యాంకు కూడా మాదిగ సామాజిక వర్గానికి సంబంధించినవి 60 వేల ఉండ డం కలిసి వచ్చే అవకాశం.పిడమర్తి రవికి తనను పార్టీలోకి ఆహ్వానించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక అండదండలు ఆశీస్సులు పూర్తిగా ఉన్నాయి. లోకల్ నాయకుల అండ, ఆర్థిక బలం, సామాజిక వర్గం మూడు దారులు కూడా పిడమర్తి వైపే ఉండడం అతనికి కలిసి వచ్చే అంశం. తుంగతుర్తి నియోజకవర్గంలో దామోదర్ రెడ్డి సూచించిన వ్యక్తిని కాకుండా వేరే ఎవరికి టికెట్ వచ్చిన అధికార పార్టీ అభ్యర్థి సునాయాసంగా గెలవడం తథ్యం.గతంలో రెండు సార్లు పోటీ చేసి ఓడిపోయిన అద్దంకి దయాకర్ సైతం మళ్లీ పోటీ చేయడానికి పీసీసీ అధ్యక్షుని అండతో గట్టి ప్రయత్నం చేస్తున్నట్టు సమాచారం. టికెట్ తో వస్తాడు ఓడిపోగానే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండడు అనే అపవాదు అద్దంకికి కలదు. మోత్కుపల్లి నరసింహులు, వడ్డేపల్లి రవి, మందుల సామేల్, పిడమర్తి రవి, అద్దంకి దయాకర్ టికెట్ కోసం ఢిల్లీలో గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరికి టికెట్ వరిస్తుందో వేచిచూడాలి.

గ్రామాల్లో పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-మాడుగులపల్లి

మిర్యాలగూడ, సాగర్, నల్లగొండ నియోజకవర్గాల పరిధి మాడుగులపల్లి మండలంలో సమస్యాత్మక గ్రామాలైన కుక్కడం గజలాపురం, అభంగాపురం, గారకుంటపాలెం, చెరువుపల్లి, గ్రామపంచాయతీ పరిధిలలో రూరల్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో సి ఆర్ పి ఎఫ్, స్థానిక పోలీసు బలగాలతో బుధవారం రోజు ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. రూరల్ సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ ఉన్నందున గ్రామాలలో ఎవరైనా కూడా ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలకు, ప్రజా వ్యతిరేక పనులకు పాల్పడవద్దని హద్దులు మీరిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో మాడుగులపల్లి ఎస్సై కైగూరి నరేష్, ఏఎస్ఐ బండి యాదగిరి, సిఆర్పిఎఫ్ బృందం పాల్గొన్నారు.

నీటి సరఫరాలో నిర్లక్ష్యం వీడాలి



● మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ రమణాచారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నీటి సరఫరాలో నిర్లక్ష్యం వీడాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ రమణాచారి సంబంధిత సిబ్బందికి సూచించారు. బుధవారం పానగల్ రోడ్ లో ఉన్న ఫిల్టర్ బెడ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు అవసరానికి మించి నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. రూరల్‌కు సంబంధించి 16 ఎంఎల్డి, నల్లగొండ మున్సిపాలిటీకి సంబంధించి 16 ఎంఎల్డి నీటిని సప్లై చేస్తున్నట్లు పేర్కొన్నారు. మోటార్లు నిరంతరం నడుస్తున్నాయని కావలసిన జనరేటర్‌ను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. టర్బో టెస్ట్, రెసిడ్యూల్ క్లోరిన్ టెస్టుల శాతాన్ని పెంచాలని, ఓవర్ హెడ్ ట్యాంకుల వద్ద టెస్టులను చేయాలని సూచించారు. నీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం రాకుండా నీటిని సరఫరా చేయాలని సూచించారు. ఎవరూ నీటిని దుర్వినియోగం చేయవద్దని, మోటార్లను బిగించవద్దని, నల్లాలను కట్టివేయాలని, సకాలంలో నీటి బిల్లులను చెల్లించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ దిలీప్, డి ఈ వెంకన్న, ఫిట్టర్ శ్రీను మరియు సిబ్బంది పాల్గొన్నారు.

చిరుమర్తికి బహిరంగ క్షమాపణ చెప్పాలి

● చిత్రగంటి ప్రవీణ్ డిమాండ్

నవతెలంగాణ-చిట్యాల టౌన్

తెలంగాణ శాసన మండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ నకిరేకల్ పట్టణంలో ఎన్నికల ప్రచార సభలో నకిరేకల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను అసభ్య పదజాలంతో బూతులు తిడుతూ మాట్లాడడం సిగ్గుచేటని బీఆర్ఎస్ యువజన విభాగం చిట్యాల పట్టణ అధ్యక్షుడు చిత్రగంటి ప్రవీణ్ అన్నారు. బుధవారం చిట్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన యువజన విభాగం సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత జాతిని కించపరిచే విధంగా మాట్లాడిన నేతి విద్యాసాగర్‌పై పోలీసులు కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎర్పుల నరేష్, చెరుకు బాలకృష్ణ, జోగు శ్రీకాంత్, మన్నెం దిలీప్, మేడి నర్సింహా, చిర్రబోయిన పులిందర్, చిర్రబోయిన మహేష్, జిట్ట శ్రీధర్, చేగురి సైదులు, చిత్రగంటి భరత్, బాకీ నరేష్, గణేష్, చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీకేసు నమోదు చేయాలి:కేవీపీఎస్ జిల్లాకమిటీ సభ్యులు రాజు

చిరుమర్తి లింగయ్యను అసభ్య పదజాలంతో దూషించిన నేతి విద్యాసాగర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఈసం రాజు, బొడ్డు బాబురావులు అన్నారు. ఈ మేరకు చిట్యాలలో బుధవారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఇలాంటి చర్యలను రాజకీయాలకతీతంగా అన్ని ప్రజా సంఘాల ప్రతినిధులు ఖండించాలని కోరారు.



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ దేవరకొండ పట్టణ అధ్యక్షుడు

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ మాజీ సర్పంచ్ ,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పున్న వెంకటేశ్వర్లు, కేతావత్ రూపుల నాయక్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. బుధవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో మాజీ సీఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు . గత నాలుగు రోజుల క్రితం దేవరకొండకు వచ్చిన విద్యుత్తు శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి పార్టీ నుండి వెళ్లిపోవద్దని నచ్చజెప్పిన వినలేదు .ఈ కార్యక్రమంలో చిత్రియాల పిఎసిఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

క్షయ వ్యాధి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం నిర్వహించబడునుని డాక్టర్ సంజయ్ కుమార్ బుధవారం రోజు విలేకరుల సమావేశంలో తెలపడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ మాట్లాడుతూ గురువారం జరగబోయే జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం ఎన్ టి ఈ పి కార్యక్రమ అదికారి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి అనుమానుతులకు చాతి ఎక్స్ రే, కప పరీక్షలు నిర్వహించబడనని ఈ అవకాశాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.



గోపయ్యకు నివాళులర్పించిన కోటిరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

తిరుమలగిరి సాగర్ మండలం, రాజవరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఏలకాని పెద్ద గోపయ్య బుధవారం రాత్రి అనారోగ్యంతో మరణించగా గురువారం ఉమ్మడి నల్గొండ ఎంఎల్‌సీ మంకెన కోటిరెడ్డి మృతుని నివాసంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో స్థానిక సర్పంచ్ పోలేపల్లి సైదమ్మ, ఆంజనేయులు, అనుముల మండలం మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు బి.వి రమణ రాజు, కొత్తపల్లి పిఏసియస్ డైరెక్టర్ దేశ్య బాలు, మాజీ ఎంపీటీసీ పోలేపల్లి పెద్ద మైశయ్య, గరకనెట్ తండా మాజీ సర్పంచ్ రంగా సాయిా, గర్కనెట్ తండా ఉప సర్పంచ్ కిషోర్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు చుక్క పెద్ద లచయ్య, గ్రామ మాజీ అధ్యక్షులు పుల్లం రాజు, అద్దాల మల్లయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ నయిాం పాషా, గడ్డమీది సైదయ్య, యం.సి.కె.ఆర్ యువ సేన నాయకులు రవీంద్ర చారి, గడ్డమీది నాగార్జున, లింగాల శంకర్, లింగాల అభి,సి.కె యూత్ అధ్యక్షులు బండి రమేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మద్దిమడుగు మార్క్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు చింతకాయల నరసింహ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం రంగుండ్ల గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు సుమారు 150 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నాగార్జున సాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని పార్టీ లోకి అహ్వానించి కాంగ్రెస్ కండువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత చేపపిల్లల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దఅడిచర్లపల్లి

మత్స్యకారులు ఉచిత చేప పిల్లల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ మత్స్యశాఖ అధికారి ఎం.మారయ్య అన్నారు. బుదవారం మండలంలోని అక్కంపల్లి రిజర్వాయర్లో 12 లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్య కారులను అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం చలకుర్తి క్యాంపులో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-2025 విద్యా సంవత్సరంకుగాను 9వ తరగతి మరియు ఇంటర్ ప్రథమ సవత్సరం తరగతులకు గాను ఖాళీగా ఉన్న పరిమిత సీట్ల ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకొనుటకు నవంబర్ 7వ తేదీవరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆర్. నాగభూషణం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ ప్రవేశ పరీక్షకు హాజర్యయ్యే అభ్యర్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతూ 01.05.2009 నుంచి 31.07.2011 తేదీల మధ్య జన్మించి ఉండాలని, ఇంటర్మీడియట్ ప్రవేశం కోరే విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉమ్మడి నల్గొండ జిల్లాలో చదువుతూ 01.06.2007 నుంచి 31.07.2009 తేదీల మధ్యలో జన్మించి ఉండాలని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఏదేని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు ఉచితంగా ఆన్‌లైన్‌లో నవంబర్ 7లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే వారి తల్లిదండ్రుల నివాసం ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలని, రెండు తరగతుల ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి-10, 2024న నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవూర



రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ రమేష్ దీన దయాళ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.'ఏ' గ్రేడ్ ధాన్యానికి రూ.2,203, 'బీ' గ్రేడ్ (కామన్ రకం) ధాన్యానికి రూ.2,183 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి,సీఈఓ వదిరెడ్డి వెంకట్ రెడ్డి, ఏపిఎం విజయ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ మారుతున్నామన్నది అవాస్తవం



● ఎంపీపీ ఏడు దొడ్ల శ్వేత, రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-నాంపల్లి

మునుగోడు శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దగ్గరి బంధువు, నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, మండల రైతుబంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డిలు బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారని వస్తున్న వార్తలలో వాస్తవం లేదని అవి తప్పుడు వార్తలని వారు ఖండించారు. మండల కేంద్రంలో బుధవారం వారు బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖల ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. కావాలనే ప్రతిపక్ష పార్టీలు తమపై తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశం లో సర్పంచులు నాగులవంచ శ్రీలత, బల్గురీ విష్ణువర్ధన్, రమావత్ రవి నాయక్, కుందారపు రమేశ్, అంధుగుల యాదయ్య, కోరే యాదయ్య, సపావత్ సర్దార్ నాయక్, జల్లళ్ళ సైదులు, దండిగా నర్సింహా, ఎంపీటీసీ బత్తుల వంశి, నాయిని శేఖర్ రెడ్డి, గాదెపాక రమేష్, ఎదుళ్ళ రాములు, గౌరు కిరణ్, గంజి సంజీవ, బొట్టు జగన్, ఎదుల్ల సుందర్, ఎదుళ్ల యాదగిరి, వట్టికోట నరేష్, బెల్లి సత్తయ్య, దుబ్బ జగన్, దాచేపల్లి పాండు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నడిగూడెం మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమక్షంలో బుధవారం పార్టీలో చేరారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు బుతుకురి వెంకటరెడ్డి, ఎంపీటీసీ



గుండు శ్రీను, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, బాణాల నాగరాజు, బొడ్డు గోవర్దన్, చంద్రయ్య,పురుషోత్తం, పెద్దభిక్షం, బి.పెదవెంకన్న, చినవెంకన్న, శ్రీను, సాలయ్య, మల్లయ్య, కాసాని శ్రీను, రామకృష్ణ, అంజయ్య, నర్సయ్య, అంజయ్య,నగేశ్, జానకిరాములు, సురేష్, కళ్యాణ్, ప్రకాష్, పాపయ్య, రమణయ్య, మాద సావిత్రమ్మ అంజయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ దురాహంకార దాడులు ఆపాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఇజ్రాయిల్ పాలస్తీనాపై దురాహంకార దాడులను ఆపాలని, పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఇజ్రాయిల్‌పై జరుగుతున్న దాడులు అరికట్టాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) కార్యాలయం నుండి రంగా థియేటర్ వరకు ర్యాలీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలని, దాని సార్వభౌమత్వాన్ని కాపాడాలని కోరారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత ఒకరకంగా ప్రజల మీద అనేక దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని, వీటిని వామపక్ష ప్రజాతంత్రవాదులు ఖండించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, సీఐటీయూ సీనియర్ నాయకులు జుట్టుకొండ బసవయ్య, శ్రీనివాస్, ఏసోబు,శరభద్రారెడ్డి,సత్తిరెడ్డి, వెంకన్న, ఉపేందర్,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కార్మికుల పండుగ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నదని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.బుధవారం టీఎస్‌డబ్ల్యూ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ ఆధ్వర్యంలో హమాలీలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పరిశ్రమల యజమానులతో మాట్లాడి కనీస వేతనం అమలయ్యేలా చూశామన్నారు.హుజూర్‌నగర్‌లో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయడం మూలంగా అనారోగ్యంతో ఉన్న కార్మికులకు రూ.50 లక్షల వరకు చికిత్స చేయించుకునే అవకాశం లభించిందన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు,రామకృష్ణ,గోపయ్య తదితరులు పాల్గొన్నారు.



మండలంలో కేంద్ర బలగాల కవాతు

నవతెలంగాణ-మునగాల

మండలంలోని నర్సింహులగూడెం,కలకోవ, నారాయణగూడెం గ్రామాల్లో బుధవారం కేంద్ర ఐటీబీపీ బలగాలు కవాతు నిర్వహించాయి.రానున్న అసెం బ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ ప్రకాష్, మునగాల సీఐ వీరరాఘవులు, ఎస్ఐ లోకేష్, 32 మంది ఐటీబీపీ సిబ్బందితో పాటు మునగాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్రంలో హత్యా రాజకీయాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్యా రాజకీయాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.కాంగ్రెస్,ఇతర ప్రతిపక్ష పార్టీలు ఓటమి భయంతో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులపై దాడులు, హత్యా ప్రయత్నాలు, హింస రాజకీయాలు చేస్తున్నాయన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్,మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఎర్రంశెట్టి పిచ్చయ్య, మహిళా అధ్యక్షురాలు, కౌన్సిలర్లు కేఎల్ఎన్.రావు, దొంగరి మంగమ్మ, కొమ్ము శ్రీను, బోనాల అనిత, లక్ష్మారెడ్డి, గోదావరి మురళీ, కృష్ణానాయక్ తదితరులు ఉన్నారు.

గిరిజన శక్తి మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పెన్‌పహాడ్

లంబాడీల హక్కుల కోసం ఉద్యమిస్తున్న గిరిజనశక్తి సంఘం మండల నూతన కమిటీని ఆ సంఘం రాష్ట్ర నాయకులు వెంకటేష్‌నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు.మండల పరిధిలోని జల్మాలకుంట గ్రామంలో ఆ సంఘం మండల అధ్యక్షులు రవిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు.మండల ప్రధాన కార్యదర్శిగా సీతమ్మ తండాకు చెందిన శివనాయక్‌ను, మండల యువజన అధ్యక్షులుగా దుబ్బతండాకు చెందిన వాసునాయక్‌ను, మండల కార్యదర్శిగా భాస్కర్‌నాయక్‌ను, సీతమ్మతండా అధ్యక్షులుగా సైదులు నాయక్‌ను, గుడుపుకుంటతండా అధ్యక్షులుగా నాగేందర్‌నాయక్‌ను, జానారెడ్డినగర్‌తండా అధ్యక్షులుగా సందీప్‌నాయక్‌ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన.. ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

తాను తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశానని, మరోసారి తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ కోరారు.బుధవారం ఆయన మండలంలోని మండలపరిధిలోని తూర్పుగూడెం, గానుగుబండ, కరివిరాల,కొత్తగూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో మరో మారు బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమస్థానంలో ఉందన్నారు. నేడు కాలేశ్వరం నీళ్లతో జిల్లాలో తుంగతుర్తి నియోజకవర్గం పచ్చని పంట పొలాలతో కలకలాడుతుందని తెలిపారు.నాటి బీడి భూములు నేడు పచ్చని పంట పొలాలతో కనిపిస్తున్నాయని, ఇది ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు.నియోజకవర్గంలో నాడు హింసాయుత వాతావరణం ఉండగా..... నేడు ప్రశాంత వాతావరణంలో రైతులు రైతు కూలీలు ప్రజలు వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యారని నియోజకవర్గవ్యాప్తంగా ప్రశాంత వాతావరణం నెలకొందన్నారు.పదేండ్లుగా అభివృద్ధి తప్ప హత్యా రాజకీయాలకు తావు లేదని, ఇదిబీఆర్ఎస్ సాధించిన ఘనత అన్నారు.అభివృద్ధి నిధులలో 50 ఏండ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించానని తెలిపారు.సాగు, తాగు, విద్యుత్తు సౌకర్యం



లేక అల్లాడుతున్న రైతాంగానికి కాళేశ్వరం జలాలు ఒక వరమన్నారు. నియోజకవర్గంలో 49 వేల పెన్షన్లు 90 వేలకు పైగా రైతుబంధు,11వేల మందికి కల్యాణలక్ష్మీ, రైతు బీమా లాంటి పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు.ప్రజలు మరోసారి ఎన్నికల్లో విపక్షాలకు గట్టిగా బుద్ధి చెప్పి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి కావడానికి మీ ఆశీర్వాదం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు, రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు, మాజీ ఏఎంసీ చైర్మెన్ పులుసు యాదగిరిగౌడ్, ఎంపీపీ కవిత రాములుగౌడ్, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి,గుజ్జ పూలమ్మలతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐది అలుపెరుగని పోరాటం

- జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్

నవతెలంగాణ-కోదాడరూరల్

దేశంలో 43 ఏండ్ల యువజనోద్యమంలో డీవైఎఫ్ఐ అలుపెరుగని పోరాటం చేసిందని, నిరుద్యోగుల,యువత సమస్యలపై అమరవీరుల పోరాట స్ఫూర్తితో పోరాడుతామని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కాసాని కిశోర్ అన్నారు.బుధవారం మండలంలోని సుందరయ్యభవన్ ప్రాంగణంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేశగాని భద్రయ్య ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవం నిర్వ హించారు. అంతకుముందు నడిగూడెం మండల అధ్యక్షులు జమ్మి ఎల్లయ్య సంఘం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .నాటి నుండి నేటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక సమరశీల పోరాటాలు చేసింది తమ సంఘమేనన్నారు.భవిష్యత్‌లో కుడా అమరవీరుల స్ఫూర్తితో నేడు నిరుద్యోగులు, యువతి,యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నోసిన అంజి, మండల నాయకులు కాసాని రాంబాబు, ఇందు, జమ్మి వేణు, దినేష్ ,మనోహర్, వేణు పాల్గొన్నారు.





పిల్లుట్ల రఘును గెలిపించండి

నవతెలంగాణ-గరిడేపల్లి

హుజుర్‌నగర్ నియోజకవర్గంలో ఏఐఎఫ్‌బీ పార్టీ అభ్యర్థి పిల్లుట్ల రఘుని గెలిపించాలని కోరుతూ బుధవారం ఆపార్టీ నాయకులు కార్యకర్తలు వాడవాడలా ప్రచారం నిర్వహించారు.బడుగు, బలహీన వర్గాల నుంచి వచ్చిన నాయకుడు రఘును గెలిపించాలని కోరారు.మండలపరిధిలోని గడ్డిపల్లి, మర్రికుంట ,ఎర్రకుంట గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పేదల ఆశాజ్యోతి, బలహీన వర్గ నాయుకుడైన పిల్లుట్ల రఘును అందరు ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన చింతకాయల నాగరాజు

నవతెలంగాణ-మునగాల

మునగాల గ్రామానికి చెందిన చింతకాయల నాగరాజును బుధవారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ కార్యకర్తలకు ఇకముందు భవిష్యత్‌లో మంచి అవకాశాలు కల్పిస్తామన్నారు. కోదాడ నియోజకవర్గంలో అవకాశవాద రాజకీయాలను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు.కాంగ్రెస్‌ను ఓడించడం కోసం పార్టీ కార్యకర్తలు, నాయకులు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు.కష్టపడి ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంకర అజయ్‌కుమార్,మునగాల తాడువాయి సింగిల్ విండో చైర్మెన్ కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు,పార్టీ మండల అద్యక్షులు తొగరు రమేష్, మునగాల సర్పంచ్ చింతకాయల ఉపేందర్,ఉపసర్పంచ్ ఎల్.వెంకయ్య, తుపాకులభాస్కర్, ఎల్పీ రామయ్య, బంగారు సత్యం, ఎల్పీ.నాగబాబు, గట్టు గురుమూర్తి, ఎస్‌కె.సైదా, వెంకన్న, పాల్గొన్నారు.



టీడీపీ ఆధ్వర్యంలో సంబురాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు బెయిల్ మంజూరవ్వడంతో టీడీపీ నాయకులు బుధవారం మండలకేంద్రంలో సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు శెట్టిపల్లి సైదులు,మండల నాయకులు షేక్ అలీసాబ్, రాయిరాల వంశీ, మల్లయ్య లక్ష్మీనారాయణ, శ్రీను,గోవింద్, గోపయ్య, హుస్సేన్, మేడి శ్రీను, పుట్ట సైదులు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

కూసుకుంట్లను గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీతోపాటు పరిధిలోని లింగోజిగూడెం, తంగడపల్లి, లక్కారం, తాళ్లసింగారం, లింగారెడ్డి గూడెం గ్రామాల్లో మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం బూత్ స్థాయిలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని పథకాలు, అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓట్లు వేసి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ బండమీది మల్లేశం, కోరగోని లింగస్వామి, నాయకులు వల్లందాసు సతీశ్‌గౌడ్, రమణగోని రఘు, పర్నె శంకర్‌రెడ్డి, వినుగొండ యాదగిరి, తొర్పునూరి మారయ్యగౌడ్, గణేశ్‌గౌడ్, ఎమ్‌డి.ఉస్మాన్, బోసి దుర్గయ్య, ఊదరి స్వామి పాల్గొన్నారు.

అభివృద్ధి కొనసాగాలంటే మరో అవకాశమివ్వండి



- సొంత డబ్బులతోనైనా హామీలను అమలు చేస్తా
- మండలానికి గోదావరి జలాలను అందిస్తాను
- గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- ఆత్మకూర్ఎం

ఆలేరునియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం, నియోజకవర్గం అభివృద్ధి కొనసాగాలంటే తనకు ఓట్లు వేసి గెలిపించి మరో అవకాశం ఇవ్వాలని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రజలను కోరారు.బుధవారం మండలంలోని పుల్లాయిగూడెం, కూరెళ్ళ, రాఘవపురం,దుప్పల్లి, నర్సాపురం, లింగరాజుపల్లి, పల్లెర్ల, తుక్కాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులను బిచ్చగాళ్లు అంటూ మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు అందాయన్నారు. రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా,24 గంటలఉచిత కరెంటు ఇస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు 3 గంటల కరెంటు చాలు అంటున్నారు,ఉత్తమ కుమార్ రెడ్డి రైతు బంధు నిలిపివేయాలని ఎన్నికల కమిషన్ కోరడం వారికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి రాష్ట్రంలోని రైతులకు అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనను శాసనసభ్యురాలుగా, కెసిఆర్ ను మూడవసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ మోతే సోమిరెడ్డి, డిఎల్ డిఏ ఛైర్మెన్ మోతే పిచ్చిరెడ్డి, కొప్పుల హరిదీప్ రెడ్డి, మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేశం, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ,యాస ఇంద్రారెడ్డి, జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి, సర్పంచులు భాషబోయిన ఉప్పలయ్య, పెసరు గిరిజ, దొండ కమలమ్మ, నాయిని నరసింహారెడ్డి , మండల నాయకులు భానుప్రకాష్, పురుషోత్తం రెడ్డి, యశ్వంత్,ఎంపీటీసీ అందాలు, టిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ ,మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ తదితరులు పాల్గొన్నారు.



ఇజ్రాయిల్ దురంహంకార దాడులు ఆపాలి

- పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలి

సూర్యాపేట: పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురంహంకార దాడులను వెంటనే ఆపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపల్లి సైదులు, ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి మేకనబోయిన సైదమ్మ డిమాండ్ చేశారు.సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం, తెలంగాణ రైతుసంఘం, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, ఆవాజ్, ప్రజానాట్యమండలి, పట్నంజిల్లా కమిటీల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నల్లాలబావి సెంటర్‌లో పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇజ్రాయిల్ సాగిస్తున్న జాతి అహంకార విధానాన్ని వారు తీవ్రంగా ఖండించారు. పాలస్తీనాపై జరుగుతున్న దాడిని మానవత కోణంలో చూస్తామా? రాజకీయ కోణంలో చూస్తామా? అని అన్నారు. అక్కడ మహిళలు, పిల్లలు, వృద్ధులు చనిపోయారని, వారికి ప్రపంచమంతా సానుభూతి వ్యక్తం చేయాలన్నారు.పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలంటూ ఐక్యరాజ్యసమితిలో 140 దేశాలు తీర్మానం చేశాయని గుర్తు చేశారు. అయితే ఇందులో భారతదేశం పాల్గొనలేదని, ఇది అవమానకరమని అన్నారు. గతంలో న్యాయం పట్ల, బాధితుల పక్షాన భారత్ నిలబడిందని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం వచ్చాక ఆ పరిస్థితిలో మార్పు వచ్చిందన్నారు. అయితే పాలస్తీనా ఉనికి లేకుండా చేసేందుకు ఇజ్రాయిల్ దాడులకు పాల్పడుతుందన్నారు.బాధితుల పక్షాన నిలబడాలని, వారికి భారత ప్రజానీకం సంఘీభావంగా ఉండాలని కోరారు.ఇజ్రాయిల్ అమానుషంగా గాజాపై దాడులు చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్‌రెడ్డి,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పులవెంకన్న, పట్నం జిల్లా కన్వీనర్ జిల్లాపల్లి నరసింహారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వినోద్‌నాయక్, ఆవాస్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్, సీఐటీయూ జిల్లా నాయకులు మేకనబోయిన శేఖర్, దోసపాటి శ్రీను, పిండిగ గోపి తదితరులు పాల్గొన్నారు.

బహుజనులంతా ఏకతాటిపై నడుద్దాం

- ప్రజలే నా బలం-బలగం
- ప్రస్తుతం ట్రైలర్ మాత్రమే....ముందుంది సినిమా
- తన హత్యకు సుపారిప్లాన్
- బహుజనవాదాన్ని అసెంబ్లీకి పంపండి
- బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్



నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట నియోజకవర్గంలోని బహుజనులంతా ఏకతాటిపై ఉండి, రాజ్యాధికారం తెద్దామని బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ పిలుపునిచ్చారు.నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను బిఎస్పీలో చేర్చుకుంటూ ఎన్నికల రణరంగంలో కదం తొక్కుతున్న జానయ్య యాదవ్ బుధవారం 'నవతెలంగాణప్రతినిది' తో మాట్లాడారు.

బహుజనుల రాజ్యం సాధ్యమేనా?

సూర్యాపేట నియోజకవర్గంలోని బహుజనులంతా ఏకతాటిపై నడిచి రాజ్యాధికారం తెస్తాం.అగ్రకులాల నాయకుల ఆగడాలను అరికట్టాలంటే బహుజన రాజ్యం రావల్సిందే. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు బహుజనులను ఓటు బ్యాంకు వరకే ఉపయోగించుకుంటున్నారే తప్ప నాయకులుగా ఎదగనీయడం లేదు. అందుకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు మేల్కొని మన పక్షాన నిలబడే బీఎస్పీ నాయకత్వాన్ని బలోపేతం చేసుకుందాం.

ఎన్నికల్లో అగ్రకులాల ఆధిపత్యాన్ని ఎలా ఎదుర్కొంటారు?

అగ్రకులాలపై ఒక బహుజనుడు పోటీ చేయడాన్ని వారు జీర్ణించుకోలేనప్పటికి ఇందుకు ప్రజలు హర్షిస్తున్నారు.ప్రజాబలం-ధన బలం మధ్యే పోరు ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఓటు వేసే ముందు ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ప్రజాబలం ముందు ధనబలం ఏ మాత్రం పనిచేయదు.

బీఆర్ఎస్ ప్రజలకిచ్చిన హామీలను పూర్తి చేసిందని భావిస్తున్నారా?

దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాల్లో అనేక అక్రమాలు జరిగాయి.

మంత్రి జగదీశ్‌రెడ్డికి మీకు మధ్య గ్యాప్ ఎందుకు వచ్చింది?

నియోజకవర్గంలో జరిగిన అక్రమాలపై తాను ప్రశ్నించడంతో తనపై అక్రమ కేసులు పెట్టించారని ధ్వజమెత్తారు.నిత్యం జనం మధ్యలో ఉన్న తనను వారితో వేరు చేయాలని చూస్తే జనం తరిమి కొడతారని హెచ్చరించారు.

2018 ఎన్నికల్లో మంత్రి గెలుపులో మీ పాత్ర?

2018లో ఆయన గెలుపు కోసం నేను చేసిన పాత్ర ఏందో అందరికి తెలుసు. అర్ధరాత్రి గెలుపు కోసం కన్నీరుపెట్టుకున్న చరిత్ర ఆయనది.

మంత్రి చేసిన అభివృద్ధితో మీరు ఢీ కొట్టగలరా?

వందలాది కాంట్రాక్టర్ల కడుపు గొట్టి, ఒకే వ్యక్తికి కాంట్రాక్టులు ఇచ్చి రూ.కోట్లు వెనుక వేసుకున్నది నిజం కాదా.. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు.

ఈసారి ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఉంటుందా ?

అగ్రవర్ణాల కుట్రలలో భాగంగా నియోజకవర్గంలో బీసీలను పోటీ చేయకుండా ఎన్నో కుట్రలు చేశారు.ఏ పార్టీ నుండి అగ్రవర్ణ నాయకులు వచ్చిన కడుపులో పెట్టుకొని బహుజనులు గెలిపించారు.సూర్యాపేట 70 ఏండ్ల చరిత్రలో ఒకే ఒక్కసారి బీసీబిడ్డ ధర్మభిక్షం మాత్రమే ప్రాతినిధ్యం వహించారు.ఈసారి ప్రజల్లో చైతన్యం వచ్చింది.బహుజన వాదంతో వస్తున్న తనకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అండగా ఉంటామని హామీ ఇస్తున్నారు.

మీ పై నమోదైన కేసుల వెనుక అంతర్యం ఏమిటి?

రూ.కోటి సుఫారీ ఇచ్చిన వ్యక్తితోనే నాపై తప్పుడు కేసులు పెట్టించారు.సుపారి హత్యకు ప్లాన్ చేసి, నా కుటుంబమే లేకుండా చేయాలని చూశారు.ఒకే రోజులోనే 74 కేసులు పెట్టించడం నీచ రాజకీయ చరిత్రకు నిదర్శనం.నిజంగా అన్యాయం జరిగిందని తేలితే వారికి అందరి సమక్షంలో అన్ని విధాలుగా న్యాయం చేయడానికి సిద్ధం.

ప్రజాదర్బార్ పట్ల మీ అభిప్రాయం?

వివిధ సమస్యలతో వచ్చే ప్రజల బాధలను విని వారికి న్యాయం చేయడానికి ప్రజా దర్బార్ వేదికగా ఉన్నది.దర్బార్ ఏర్పాటు చేసి కొన్నేండ్లుగా వేలాది మంది ప్రజలకు న్యాయం చేయడం జరిగింది. ప్రజలకు, నాయకులకు మధ్య వారధిగా ప్రజాదర్బార్ దోహదపడుతుంది.

ప్రజలతో మీకు ఉన్న అనుబంధం?

ఏ సమయంలో నైనా...రేయింబవళ్లు అన్న,తమ్మి అని పిలిస్తే పలుకుతాను...ఆ సమయంలో వారి సమస్యలను నా సమస్యగా భావించి పనిచేస్తా.అందుకే నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ తనను అభిమానిస్తారు.ప్రజలే నా బలం-బలగం.వారి ప్రేమానురాగాలతోనే తాను మంత్రిని ఢీ కొట్టుతున్నాను.ప్రస్తుతం ట్రైలర్ మాత్రమేనని ప్రజల మద్దతుతో ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థులకు మున్ముందు సినిమా చూపిస్తాను.

ఎమ్మెల్యేగా గెలుస్తారని నమ్మకం ఉందా?

అగ్రకుల నాయకత్వంలో పనిచేసే బహుజనులు ఇప్పటికైనా స్వతహాగా బయటకు రండి. బీసీల ఆత్మగౌరవాన్ని బలిచేయొద్దు.రాబోయేది బహుజన రాజ్యమేనని గుర్తుంచుకోవాలి.అధికారం అనేది ఎవరికి శాశ్వతం కాదు.సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన ఏనుగు గుర్తుపై ఓటేసి అసెంబ్లీకి పంపించాలని కోరారు.

బీఆర్ఎస్‌వి ప్రజా వ్యతిరేక విధానాలు



- కాంగ్రెస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం కోరారు. బుధవారం పట్టణంలోని 6, 7 వార్డులలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వివరిస్తూ తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని విమర్శించారు. అవినీతి కి కేరాఫ్ కేసీఆర్ ప్రభుత్వమని విమర్శించారు. అనంతరం ఆయా వార్డులకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ విద్యార్థి విభాగాలతో సమావేశం..

వేముల వీరేశం బుధవారం స్థానిక పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో ఎన్ఎస్‌యుఐ విద్యార్థి విభాగాల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు సవివరంగా వివరించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి నగరికంటి ఏసు పాదం, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజలి యాదవ్, విద్యార్థి ఉద్యమ నాయకులు కొమ్మనబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు...

నవతెలంగాణ- భువనగిరిరూరల్

బీబీనగర్ మండలం రావిపాడు తండా గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి గ్రామ ఉప సర్పంచ్ , వార్డ్ సభ్యులు బుధవారం చేరారు. కాంగ్రెస్ భువనగిరి నియోజవర్గ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రావిపాడు తండా గ్రామ ఉపసర్పంచ్ బానోతు గమ్లి, వార్డ్ సభ్యులు బానోతు శంకర్, బానోతు గణేష్, బానోతు శ్రీనివాస్,బానోతు లక్ష్మి,దినేష్, అజయ్, వినోద్, విజయ్ కుమార్ గ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి చరిత్రను తిరగరాయాలని, సేవ చేయడానికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, మందడి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారు

- భూపాల్ రెడ్డి గెలుపు ఖాయమైంది
- అభివృద్ధి ముందు కోమటిరెడ్డి జిమ్మిక్కులు నడవవు
- పార్టీకి ద్రోహం చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారు
- బండ నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

భూపాల్ రెడ్డి గెల్చిన తర్వాతనే అన్ని పనులు పూర్తి అయ్యాయి. కొంత మందిని లోబర్చుకొని కాంగ్రెస్ లో చేర్చుకుంటే అయ్యేది ఏమి లేదని ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే వున్నారని నల్లగొండ నియోజక వర్గ ఎన్నికల ఇన్‌చార్జ్, జడ్పీ చెర్మెన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా నల్గొండ నియోజకవర్గాన్నీ సర్వ నాశనం చేసిన కాంగ్రెస్ వారు అండర్ గ్రౌండ్‌డ్రైనేజీని అసంపూర్తిగా వదిలేశారని భూపాల్ రెడ్డి గెల్చిన తర్వాతనే అన్ని పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కోమటిరెడ్డికి మతిస్థిమితం లేదు. ఎప్పుడు ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదని ఎద్దేవ చేశారు. భూపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి ముందు కోమటిరెడ్డి జిమ్మిక్కులు నడవవని ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ, ఉమ్మడి నల్గొండ జిల్లా పార్టీ ఇన్‌చార్జి తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వం లో ఉమ్మడి నల్గొండ అభివృద్ధి జరిగిందని, తెలంగాణ నంబర్1 స్థానం లో నిలిచిందన్నారు. పూల రవీందర్ మాట్లాడుతూ నల్లగొండలో ఊహకందని విధంగా అభివృద్ధి జరిగిందని, భూపాల్ రెడ్డి చేసిన అభివృదే ఆయన్ను గెలిపిస్తుందని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి మాట్లాడుతూ కోమటిరెడ్డికి కోతలు కోయడం తప్ప ఏమీ చేత కాదని విమర్శించారు. చెరుకు సుధాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, అభివృద్ధి, సంక్షేమం జోడెదుల్లాగా ముందుకు పోతున్నాయని అన్నారు. కోమటిరెడ్డి సంస్కారంలేని వ్యక్తి, కాంగ్రెస్ లో దొరల అజమాయిషీ ఉంటుంది. బీసీలను అనగదొక్కి కోమటిరెడ్డి పబ్బం గడుపుకున్నారని విమర్శించారు. నల్గొండ ఎంఎల్ఏ అభ్యర్థి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ అన్ని ఆలోచన చేసి విచక్షణతో ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 1350 కోట్లతో నల్లగొండ పట్టణ అభివృద్ధి చేశామని, కోమటిరెడ్డి డబ్బులతో రాజకీయం చేస్తున్నాడు. పార్టీకి ద్రోహం చేసి కోమటిరెడ్డి పంచన చేరిన వారికి ప్రజలే బుద్ధి చెవుతారని అన్నారు.



నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో అభ్యుదయ యువజన సమైక్య యూత్ ఆధ్వర్యంలో యూత్ సభ్యుడైన కోమటి శ్రీను కొన్ని రోజులు కింద మృతి చెందారు.ఆ నిరుపేద కుటుంబానికి యూత్ సభ్యుల సహకారంతో బుధవారం రూ.17వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బోయపల్లి కిషన్,కాకర్లరమేశ్,నాయిని అంజయ్య,యూత్ అధ్యక్షులు రేగుల మహేందర్,దయా యాదవ్ కోల మహేష్,పయ్యముల సురేష్, కందుకూరు కాంతయ్య,కొడిడల రాజు,దోర్నాల కృష్ణ,కొడిదల అంజి,కారుపోతుల సంతోష్,బేతు ప్రవీణ్,సుత్తోజ్ రాజు,పాక యాకన్న,పాలబిందెల ఉమేష్,నక్క మహేష్, పాక మహేష్,నక్క సురేష్,రేగుల మహేష్,కొడిదల హరీష్, ఎస్‌కె రషీద్ తదితరులు పాల్గొన్నారు.

చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-చిట్యాల



నకిరేకల్ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు తనను ఆశీర్వదించాలని నకిరేకల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలంలోని ఏపూరు, గుండ్రాంపల్లి గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు గెలుపుకు పునాదులు అవుతాయని సంక్షేమ పథకం అందుకోని కుటుంబం నియోజకవర్గంలో లేదనీ, బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్ల అధికారంలోకి వస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవిని నేతి విద్యాసాగర్ రావుకి టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చి గౌరవిస్తే స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి దళిత ఎమ్మెల్యేని అయినటువంటి నన్ను అసభ్య పదజాలంతో దూషించడం బెదిరించడం దుర్మార్గమైన చర్యని అన్నారు. ఇలాంటి వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. గుండ్రాంపల్లి గ్రామంలో ఇతర పార్టీల నుండి సుమారు 50 మంది నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో సీమ సాయి, రత్నం నగేష్, కొంకణ వినయ్, బండారు సాయి ప్రకాష్, రవీందర్, కొంకణ హేమలత, రత్నం సాయి, సీమ నగేష్ తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, మున్సిపల్ ఛైర్మెన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చెర్మెన్ ఆదిమల్లయ్య, పాలెం మల్లేష్, గుండ్రాంపల్లి గ్రామ సర్పంచ్ రత్నం పుష్ప నరసింహ, యువజన విభాగం నియోజకవర్గ నాయకులు తుమ్మల నాగరాజు రెడ్డి, పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేద్దాం...హ్యాట్రిక్ విజయం సాధిద్దాం

నవతెలంగాణ-తిరుమలగిరి



తుంగతుర్తి నియోజకవర్గంలో ఆరు దశాబ్దాలలో జరగని అభివృద్ధి కేవలం దశాబ్ద కాలంలోనే చేసి చూపించి అభివృద్ధిని సమృద్ధిగా అందించిన ఉస్మానియా యువ కెరటం, తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ కారు గుర్తుకు ఓటేసి యాట్రిక్ విజయం సాధించుకునే దిశగా నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి మరోసారి తుంగతుర్తి గడ్డపై గులాబీ జెండా ఎగురవేసి విజయ డంఖా మోగించాలని తిరుమలగిరి మండల గ్రంథాలయ చైర్మెన్ మోడెపు సురేందర్ కోరారు.బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమంతో అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి జననేతగా ఎదుగుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ కార్యకర్తలను, నాయకులను ఆదుకుంటూ పార్టీ పటిష్టత కోసం నిరంతర కృషి చేయడంతో నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను మహా వృక్షం లాగా తయారుచేసి,ఆ వృక్షం కింద లక్షలాది మంది సుఖ జీవనం సాగించేలాగా తయారు చేశారన్నారు.9 ఏండ్ల పాలనలో నియోజకవర్గంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు.గ్రామాలు, తండాల రూపురేఖలు మార్చారని, ఏళ్ల తరబడి బీడుగా ఉన్న భూములకు కాళేశ్వరం, గోదావరి నీళ్లు అందించి సస్యశ్యామలం చేసి లక్ష ఎకరాలను సాగులోకి తీసుకువచ్చారన్నారు.చిన్నా, పెద్దా, పాత, కొత్త తరం వాళ్లను కలుపుకూ పోతూ విమర్శలకు తావు లేకుండా నిత్యం ప్రజల్లో ఒకరిగా ఉంటూ సమస్యలను ప్రత్యక్షంగా చూసి సంబంధిత అధికారులతో మాట్లాడి వ నం లం చే ం౦ం న న్త న్నార న్నార ం. నియోజకవర్గంలో యువత చూపు యువకిశోరం వైపు అడుగులు వేస్తూ అభివృద్ధికి ఆకర్షితులై ఆయన వైపు నిలుస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు రైతుబంధు, రైతుబీమా, రైతు వేదికలు, పల్లె ప్రకృతివనాలు, వైకుంఠధామాలు, కల్యాణలక్ష్మి,పల్లె దవాఖనాలు, ఎస్సీ,బీసీ ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా కోట్ల రూపాయల సాయం, సబ్‌స్టేషన్లు, కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, సీఎంఆర్ఎఫ్ నిధులు, గొర్రెలు పంపిణీ, చేప పిల్లల పంపిణీ, గురుకులాల ఏర్పాటు, రహదారుల నిర్మాణం, మున్సిపాలిటీల ఏర్పాటు, కమ్యూనిటీ భవనాలు, దళిత బంధు, బీసీబంధు లాంటివి నియోజకవర్గంలో ఇప్పటివరకు అభివృద్ధి కార్యక్రమాల కింద రూ.2168.00 కోట్లు, సంక్షేమ పథకాల ద్వారా రూ. 3473.73 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తిచేసి నియోజకవర్గంలో మొత్తంగా 5641.73 వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేసి మునుపెన్నడూ లేని విధంగా పరిపాలన సాగించి అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ తుంగతుర్తి అనే విధంగా చేసి చూపించారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ కారు గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.



మునుగోడులో.. వెనకబడ్డ బీజేపీ

- ముందువరసలో బీఆర్ఎస్, ద్వితీయ స్థానంలో కాంగ్రెస్

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మునుగోడు నియోజకవర్గం లో బీజేపీ సాధారణ ఎన్నికల్లో వెనక బడి పోయింది.ఆ పార్టీ అభ్యర్థి అని నమ్మిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆఖరి క్షణంలో బీజేపీని నట్టేట ముంచి వెళ్లారు. దీంతో బీజేపీకి అభ్యర్థుల దొరకని పరిస్థితి దాపురించింది.ప్రతి ఎన్నికల్లో మూడవ స్థానంలో ఉండే బీజేపీ ఉప ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి రాక వల్ల రెండవ స్థానానికి చేరుకుంది. రాజగోపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో కాంగ్రెస్ నుంచి ఆయన వెంట వచ్చిన క్యాడర్ అంత తిరిగి కాంగ్రెస్ లో చేరడంతో బీజేపీ మరింత దిగిలా పడిందని ప్రజలు,రాజకీయ పరిశీలకులు చర్చించుకుంటున్నారు.ఉప ఎన్నికలలో ఓటమి చెందిన రాజగోపాల్ రెడ్డి తిరిగి నియోజకవర్గాన్ని,బీజేపీ పార్టీని పట్టించుకోకపోవడం వల్ల పాత కొత్త క్యాడర్ మధ్య సఖ్యత లేని కారణంగా కొంతమంది నాయకులు పార్టీని వీడి బీఆర్ఎస్,కాంగ్రెస్‌లో కలిసిపోయారు.నామినేషన్ల ఘట్టం ప్రారంభం కావస్తున్న మునుగోడు బరిలో నిలిచే అభ్యర్థి ఎవరో ఆ పార్టీ ప్రకటించక పోవడం వల్ల ఉన్న కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. కాంగ్రెస్ టికెట్ ఆశించి మరోసారి భంగపడ్డ చలమల కృష్ణారెడ్డి గత్యంతరం లేక మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలోబీజేపీ కండువా కప్పుకున్నారు.చలమల కృష్ణారెడ్డి బీజేపీ అభ్యర్థి కానున్నారని ప్రచారం జరుగుతుంది. దీంతో బిజెపికి అభ్యర్థి దొరికినట్లు అయింది.

ముందు వరుసలో బీఆర్ఎస్

అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నియోజకవర్గంలో అభ్యర్థుల ఎంపిక,ఎన్నికల ప్రచారంలోనూ ముందు వరుసలోనే ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా సిట్టింగ్ లకే సీట్లు కేటాయించడంతో అసమతి ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ కు మునుగోడులను అసమతి గళాలు వినిపిస్తూనే ఉన్నాయి.అయినా బీఆర్ఎస్ ప్రచారంలో ముందుకు సాగుతున్న పరిస్థితి కనబడుతుందనీ ప్రజలంటున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు మండల కేంద్రంలో ముఖ్యమంత్రితో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు.బిఆర్ఎస్ అభ్యర్థి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో గ్రామ శాఖల సమావేశం నిర్వహించి సమీక్ష చేసినట్లు తెలుస్తుంది.40 మంది ఓటర్లకు ఒకరిని చొప్పున బాధ్యులను ఎంపిక చేసి లోలోపల ప్రచారం నిర్వహిస్తున్న పరిస్థితి కనబడుతుంది.

ద్వితీయ స్థానంలో కాంగ్రెస్ : నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికలో ద్వితీయ స్థానంలో ఉన్నప్పటికీ పార్టీ ప్రచారంలో వెనకబడే ఉంది. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో చలమల కృష్ణారెడ్డికి పాల్వాయి స్రవంతికి మధ్య గ్రూపుల గోల ఉండేది.ఉప ఎన్నికల్లో టికెట్ ఆశించి భంగపడ్డ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి సాధారణ ఎన్నికల్లో తనకే టికెట్ వస్తుందని బహిరంగంగానే ప్రకటించుకున్నారు.గ్రామ మండల కమిటీ పదవులను తన అనుయాయులకే కట్టబెట్టారని మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి కూతురు పాల్వాయి స్రవంతి గాంధీభవన్లో సైతం రచ్చ చేసింది.పాల్వాయి స్రవంతి, మాజీ ఏఐసిసి సభ్యులు పున్న కైలాస ఒక గ్రూపుగా ఏర్పడి చలమల కృష్ణారెడ్డి దిష్టిబొమ్మను సైతం దగ్ధం చేయించారు.చలమల కృష్ణారెడ్డి పై పాల్వాయి స్రవంతి గ్రూపు పాల్వాయి స్రవంతి గ్రూపు పై చలమల కృష్ణారెడ్డి గ్రూపు ఒకరిపై ఒకరు పత్రిక ప్రకటనల ద్వారా ఆరోపణలు సైతం చేసుకున్నారు.తీరా అభ్యర్థుల ఎంపిక సమయం వచ్చేసరికి మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపికి రాజీనామా కాంగ్రెస్ లో చేరారు.చేరిన వెనువెంటనే మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించడంతో కార్యకర్తలు కలవరపడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి హెూదాలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం చౌటుప్పల్ లోని ఆందోళన మైసమ్మ గుడి ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీగా మునుగోడు లోని తన క్యాంప్ ఆఫీసుకు వెళ్లారు.మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ ఆశించి మరోసారి భంగపడ్డ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ ఓడించడమే తన లక్ష్యం అంటూ కాంగ్రెస్ ను వీడి బీజేపీలో చేరారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

దండు మల్కాపురం గ్రామపంచాయతీ ఆరో వార్డు సభ్యుడు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆయన వెంట 20 మంది యువకులు చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి,జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజుగౌడ్ వార్డు మెంబర్లు ఈడ్డుల విజయ్ కుమార్ యాదవ్,చేపూరి గణేష్,మహంకాళి రాజేష్ ఖన్నా,గౌస్ ఖాన్,గుండ్ల శేఖర్,చందుపట్ల సాయి నేత,దౌడు లింగస్వామి,గుండ్ల లింగస్వామి, బుర్ర శివకుమార్,ముదిగొండ మహేష్,బుర్ర శ్రీకాంత్, పెంబళ్ల శ్రీకాంత్,చిలువేరు సాయికుమార్ పాల్గొన్నారు.

20న జిల్లా సదస్సును జయప్రదం చేయండి

- **ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురుపంగ ప్రకాష్, వనం ఉపేందర్**



నవతెలంగాణ- భువనగిరిరూరల్

వికలాంగులందరికీ ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలని వికలాంగుల పెన్షన్ 10వేల రూపాయలకు పెంచాలని ఈ నెల 20న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా సదస్సును జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురుపంగా ప్రకాష్ , వనం ఉపేందర్ పిలుపునిచ్చారు . బుధవారం జిల్లా కేంద్రంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు ఎదుర్కొంటున్న 39 సమస్యపై వికలాంగుల డెకరేషన్ ప్రకటించామని, డిక్లరేషన్‌లో ఉన్నటువంటి అంశాలను రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొల్లేపల్లి స్వామి జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత సామాజిక నాయకులు బట్టు రామచంద్రయ్య ఆ సంఘం నాయకుడు నరసింహ లింగ నాయక్ లు పాల్గొన్నారు.

యువత సేవా దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలి



- **డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్**

నవతెలంగాణ-భువనగిరి

సమాజంలో నేటి యువత వ్యక్తిగత జీవితంతో పాటు సేవా దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. బుధవారం డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా భువనగిరి మున్సిపల్ పరిధిలోని సహృదయ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమర మాట్లాడుతూ.ప్రస్తుతం సమాజంలో వ్యక్తిగత అవసరాల కోసం జరిగే పోరాటం ఇతర కార్యక్రమాలతో పాటు పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న మతపరమైన, హిందుత్వం పేరుతో మనుషల మధ్య తేడాలు తీసుకువచ్చి వైశ్యామ్యాలను రెచ్చగొడుతూ పరిపాలన సాగిస్తున్నాయన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరించి మళ్లీ ఇప్పుడు ఎన్నికల సందర్భంగా తప్పుడు వాగ్దానాలు చేసి యువతను మోసం చేయాలని కుట్ర జరుగుతుందన్నారు. ఎన్నికల్లో యువతను మోసం చేసిన ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోడీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, నాయకులు మాటూరు నాని గౌడ్, సహృదయ సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నం చేసినవారికి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ మండల,పట్టణ అధ్యక్షులు గిర్కటి నిరంజన్‌గౌడ్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోబీఆర్‌టీయూ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి,రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్ యాదవ్,మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ,సర్పంచులు ఏలువర్తి యాదగిరి,చౌట వేణుగోపాల్ గౌడ్ నాయకులు నవీన్ రెడ్డి,కృష్ణ,మహేష్,వెంకటేష్,శివ,సురేష్,లింగం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ -తుర్కపల్లి

మండలంలోని రుస్తాపురం, కోక్య తండా, పీర్య తండాలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మెన్ ధనావత్ బిక్కు నాయక్ ,ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్ ,ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దే కరుణాకర్, సర్పంచులు భూక్య సరిత రామోజీ నాయక్, వంకరి లావణ్య నారాయణ, మండల మహిళా విభాగము అధ్యక్షురాలు గోనె శోభ, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదిస్తే గ్రామాల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని శివారెడ్డి గూడెం, పెద్ద రావులపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు,సీసీ రోడ్లు, వీధిలైట్లు మౌలిక వసతులను కల్పించినట్లు తెలిపారు . గ్రామాలలోమరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ ను గెలిపించి హ్యాట్రిక్ విజేతగా నిలపాలన్నారు కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జడ్పిటిసి కోటపుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ ,మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి ,చిలువేరు బాలనరసింహ, కందాడి భూపాల్ రెడ్డి, రావుల శేఖర్ రెడ్డి సర్పంచ్ పెసర్ల మంజుల మైపాల్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు

కేసీఆర్ మ్యానిఫెస్టోతో ప్రచారం



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

దండుమల్కాపురం గ్రామంలో 68,69 మరియు71 బూతులలో తొలి ఓటర్లతో బీఆర్ఎస్ చౌటుప్పల్ మండలం అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ బుధవారం మ్యానిఫెస్టోతో ప్రచారం నిర్వహించారు. మునుగోడు ముద్దుబిడ్డ అభివృద్ధి ప్రదాత బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని మరొకసారి గెలిపించి అభివృద్ధి చేసుకోవాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలువర్తి యాదగిరి,ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు,ఉపసర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఈడ్డుల మస్తాన్ బాబు,రామలింగేశ్వర స్వామి కమిటీ చైర్మన్ సుంకరి సత్యనారాయణ గౌడ్,రైతుబంధు గ్రామ శాఖ అధ్యక్షులు బోయినీ లింగస్వామి,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మహంకాళి పృధ్వి, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలి



నవతెలంగాణ- ఆలేరుటౌన్

సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు పార్టీలన్నీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలని,

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు అన్నారు. ఆలేరు పట్టణంలో జీడి కల్లు రోడ్డుకు ఉన్న లైన్ క్లబ్స్ ఆవరణ లో సిఐటియు అనుబంధ సంఘం, శ్రీ కనకదుర్గ మార్బుల్స్ అండ్ టైల్స్ అసోసియేషన్ సమావేశం జూల శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాదిమంది కార్మికులు, లక్షలాదిమంది ఉద్యోగుల సమస్యలేమి, శాసనసభ ఎన్నికలలో పోటీ చేస్తున్న పార్టీలకు , మేనిఫెస్టోలో కనిపించడం లేదన్నారు.ఓటు బ్యాంకు రాజకీయాల కోసం భ్రమ లకు గురి చేసే హామీలు తప్ప, మౌలిక మార్పులు తెచ్చే విధానపరమైన అంశాలకు మేనిఫెస్టోలో చోటు ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్కీం వర్కర్ల గురించి లేదని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పట్టలేదని అన్నారు. అసంఘటితరంగా కార్మికుల సంక్షేమం గురించి ఆలోచించలేదని, ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికులు ఉద్యోగుల ప్రధాన సమస్యల్ని చేర్చి వాటిని పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూజిల్లా నాయకులు మొరిగాడి.రమేష్, మండల కార్యదర్శి సంగీ.రాజు ,వెంకట శివ, మైల. నాగరాజు, మురళి ,వి. వెంకటేష్, ఆముదాల. ప్రవీణు, బాలరాజు, ఆలేటి, బాలు, చందు ,జన్న రవి, జూగంటి ప్రవీణ్, కుండే కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

అమ్మానాన్నా అనాథల పుణ్యక్షేత్ర నూతన వసతిగృహం ప్రారంభం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన అమ్మానాన్నా అనాథల పుణ్యక్షేత్ర నూతన వసతిగృహాన్ని బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ముక్తేశ్వర్‌రావు, అమ్మానాన్నా అనాథల పుణ్యక్షేత్ర చైర్మెన్ గట్టు శంకర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ రాజు మాట్లాడారు. ఎంతో మంది అనాథలను ఆశ్రమానికి తీసుకువచ్చి అనేక సేవలు అందిస్తున్న ఆశ్రమచైర్మెన్ శంకర్‌ను అభినందించారు. అనాథలకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. చైర్మన్ శంకర్ మాట్లాడుతూ 12 సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఆశ్రమం ప్రస్తుతం ఇప్పటి వరకు 600 మంది అనాథలను చేరదీసి సేవలు అందిస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో రోడ్లపై తిరుగుతున్న అనాథలు, వృద్ధులను ముందుమందు తమ ఆశ్రమానికి తీసుకువచ్చి సేవలు అందిస్తామని తెలిపారు. నూతన భవనానికి సుమారుగా ఏడు కోట్ల రూపాయల వరకు విరాళాలు సహకరించిన దాతలందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల భూపాల్‌రెడ్డి, తాడూరి పరమేశ్, కట్కం ప్రశాంత్, దాతలు, అనాథలు పాల్గొన్నారు.

ఐలయ్యను గెలిపించాలని వికలాంగుల ప్రచారం



నవ తెలంగాణ -ఆలేరుటౌన్

కాంగ్రెస్ ఆలేరు అభ్యర్థి బీర్ల. ఐలయ్యను గెలిపించాలని కోరుతూ మండలంలోని కొలనుపాక గ్రామంలో బుధవారం వికలాంగుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 10 సంవత్సరాలు అయినా వికలాంగుల జీవితంలో మార్పు రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కే. నరేష్ పాల్గొన్నారు.

'గాంధీ వారసులమంటూ హింసకు పాల్పడుతున్నారు'

నవతెలంగాణ -ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ చెందినవారు గాంధీ వారసులం అంటూ హింసకి పాల్పడుతున్నారని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. బుధవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బీఆర్ఎస్ క్రమశిక్షణకు మారుపేరన్నారు. కేసీఆర్ అడుగుజాడల్లో శాంతియుత మార్గంలో ప్రచారం చేస్తున్నటువంటి కొత్త ప్రభాకర్ రెడ్డి పై జనాదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ గుండాలు భక్తులతో దాడి చేశారని, తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో స్థానిక కౌన్సిలర్ బేతి.రాముడు, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు. బాలస్వామి, ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది. మురళి, ఆలేరు బిఆర్ఎస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మొరిగాడి.వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్లు, పత్తి. వెంకటేష్,పాశి కంటి. శీను, కర్రీ.అశోక్, డాక్టర్ చింత కింది. మురహరి , బిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి దయ్యాల. సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మూడు డీఏలు ఇవ్వలేదు

- పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఇవ్వాల్సిన మూడు డీఏలను ఇప్పటివరకు ఇవ్వలేదని పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఇవ్వాల్సిన మూడు డీఏలను,పీఆర్సీ కూడా ఇవ్వలేదన్నారు. డీఏలు తప్పకుండా వస్తాయని, ఐఆర్ విషయంలో ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించిన ఫిట్మెంట్ విషయంలో మంచి జరుగుతుందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ ప్రతి మండలంలో సంఘం భవనాలు నిర్మించుకోవాలన్నారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, హమీద్, దేవదానం,



శ్రీనివాసరావు, ఎండి మోహినుద్దీన్, చెన్నై సోమయ్య, చంద్రశేఖర్‌రెడ్డి,ఎంఎస్ఎన్.రాజు, కేవీఎన్.మూర్తి, 13 మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

కడుపులో పెట్టుకొని చూసుకుంటా

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ -రామన్నపేట

ప్రతి ఒక్కర్ని కడుపులో పెట్టుకొని చూసుకుంటానని కాంగ్రెస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. రామన్నపేట మండలంలోని జనంపల్లి, కొత్తగూడెం గ్రామాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీకి రాజీనామా చేసి బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. వేముల వీరేశం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో జనం పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంఎంపీటీ, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ



అధ్యక్షులు బండ దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చలమల చెన్న కృష్ణారెడ్డి, కుకుడల సత్తిరెడ్డి, కుకుడల శేఖర్ రెడ్డి , కొత్తగూడెం గ్రామ సర్పంచ్ చిల్లర కైలాసం, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శంబాల వెంకటేష్ లతోపాటు మహిళా సంఘం అధ్యక్షురాలు అంజమ్మ, కో-ఆప్షన్ సభ్యులు ఏనుగు కృష్ణారెడ్డి, రెడ్డి సంఘం మండల అధ్యక్షులు దేవి రెడ్డి సత్తిరెడ్డి, నాయకులు నీల మహేష్, గుడిపల్లి నర్సిరెడ్డి, ఏనుగు సంజీవరెడ్డి, ఏనుగు జోగి రెడ్డి, శంభాల కిష్టయ్య శంభాల ఆంజనేయులు, బత్తుల శంకరయ్య, శంబాల రాజు, ఎటెల్లి బిక్షపతి, బత్తుల గోపాల్, బత్తుల వెంకటేశం, బద్దం శ్రీరాములు, బత్తుల వెంకటేశం, పిట్టల మహేష్, జవాజి సురేష్, అంబటి పవన్, అంబటి నవీన్, నల్లబాల శరత్, నీల కిరణ్, బత్తుల శివ ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చల్లమల్ల లింగారెడ్డి, ఉపాధ్యక్షులు పబ్బు వెంకటేశం, ఆగు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రేఖ సైదులు, ఉపసర్పంచ్ నడిగోటి అనిత సైదులు, సీనియర్ నాయకులు పల్లపు రాములు, అక్కెనపల్లి నగష్, బొంత మల్లేష్, చొప్పరి మల్లేష్, గట్టు కృష్ణ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో ...
పీఓ, ఏపీఓలది కీలకపాత్ర

మొదటి పేజీ తరువాయి..

అధికారుల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని పొందాలని, ఫారములు, కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షఉట్స్ పై అవగాహన పొందాలని, మాక్ పోల్ సందర్భంగా కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్లలో ఏదైనా పనిచేయకపోయినా దానిని మాత్రమే మార్చాలని, పోలింగ్ జరిగే సందర్భంలో మాత్రం ఏది పనిచేయకపోయినా అన్నింటిని మార్చాలని, ఈ సందర్భంగా మాక్ పోల్ తిరిగి నిర్వహించాలి, కానీ ఒక్కొక్క అభ్యర్థికి ఒక ఓటును మాత్రమే వేయించాలని తెలిపారు. పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ సమయంలో కనీసం 50 ఓట్లు వేయాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాలలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు పోలింగ్ విధుల పట్ల అవగాహన కల్పించారు. జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.

రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ

మొదటి పేజీ తరువాయి..

నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈనెల 5న ఆదివారం కావడంతో సెలవు ప్రకటించారు ఆరోజు నామినేషన్లు స్వీకరించారు.

నామినేషన్ విధానం

నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచి ఆయా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు పంపిణీ జరుగుతుంది.

ఆ కార్యాలయంలోనే ఇచ్చే నామినేషన్ పత్రాలు పొందాలి

నామినేషన్ పత్రాన్ని ఫారం టూ లో సమర్పించాలి

ఈ ఫారం తో పాటు ఆఫ్ డేవిడ్ జతపరచి ఉంటుంది

పది రూపాయల నా జ్యుడీషియల్ స్టాంపు పేపర్ పై అఫీడవిట్ సమర్పించాలి.

అభ్యర్థి రెండు స్టాంప్ సైజు ఫోటోలు ఇవ్వాలి ఒకటి నామినేషన్ ఫారంపై రెండోది అఫిడవిట్ పై అతికించాలి.

అఫిడవిట్ ను మొదటి తరగతి మెజిస్ట్రేట్ లేదా నోటరీ చేయించాలి.

అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు వేయవచ్చు

నామినేషన్ వేసే అభ్యర్థి ప్రత్యేకంగా ఒక బ్యాంక్ ఖాతాను తెరిచి ఎన్నికల కోసం అందులో నుంచే ఖర్చు చూపాలి.

నామినేషన్ వేసే అభ్యర్థి వయసు 25 ఏళ్లు ఉండాలి

పోటీ చేసే అభ్యర్థి రాష్ట్రంలోని ఏదైనా నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగి ఉండాలి.

అభ్యర్థికి ప్రతిపాదించే వ్యక్తి అదే నియోజకవర్గానికి చెందిన వారై ఉండాలి.

జాతీయ రాష్ట్ర గుర్తింపు పొందిన పార్టీ తరపున పోటీ చేసేవారు నామినేషన్ వేస్తే వారిని ఒకరు ప్రతిపాదిస్తే సరిపోతుంది అదే స్వతంత్ర అభ్యర్థి అయితే పదిమంది ప్రతిపాదించాల్సి ఉంటుంది, నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే కార్యాలయంలోకి అనుమతిస్తారు.

నామ పత్రాలు దాఖలు చేసే సమయంలో ప్రమాణం చేయాల్సి ఉంటుంది.

ఎస్సీ ఎస్టీ అయితే 5వేలు డిపాజిట్, మిగతా అభ్యర్థులందరూ 10వేలు చెల్లించాలి. వీటిని బ్యాంక్ చాలానా రూపంలో చెల్లించాలి.

ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు సంబంధిత అధికారుల నుంచి పొందిన కుల ధృవీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది.

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలి

- ఇస్త్రీ చేసి మన్వితారెడ్డి ప్రచారం

నవతెలంగాణ - భువనగిరి



భువనగిరి ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్ రెడ్డిని ఓటు వేసి మరోసారి గెలిపించాలని కోరుతూ పైళ్ల మన్విత రెడ్డి విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని 33,34 వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రచారం చేస్తూనే ఇస్త్రీ షాప్ లో బట్టలను ఇస్త్రీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు, వార్డు కౌన్సిలర్ క్రాంతి అవంచిక, బాషబోయిన రాజేష్, పీఏసీఎస్ చైర్మెన్ నోముల పరమేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, అంజత్ అలి, సిద్ధుల పద్మ, బి.అర్.ఎస్ టౌన్ అధ్యక్షులు ఏవి కిరణ్, ప్రధానకార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, రాచమల్ల రమేష్, గోమారి సుధాకర్ రెడ్డి, కుశంగాల రాజు, జంగయ్య, సున్నం వెంకట్, తాడెం రాజశేఖర్, పెంట నితీష్, నాగారం సూరజ్,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి చీరలు పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో రావులపల్లి ప్రసాద్ సౌజన్యంతో సుమారు రూ.లక్ష వ్యయంతో నేరేడుచర్ల మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు, రీసోర్స్‌పర్సన్లు, సిబ్బంది 50 మంది బుధవారం చీరల పంపిణీ,జ్ఞాపికలను లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ అధ్యక్షతన రావులపల్లి ప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు చేసిన సేవలు అమోఘమని, వారి సేవలను గుర్తించి వారికి చీరల పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ సభ్యులు వారి సేవలను గుర్తించి పేదలకు సేవలందించడమే ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ జీలకర్ర రామస్వామి,జెడ్సీవై సత్యనారాయణరెడ్డి, డీసీ బట్టు మధు, చార్టర్ ప్రెసిడెంట్ కె.సీతారాంరెడ్డి, చార్టర్ సెక్రెటరీ ఆర్.రామన్న,ఎంజేఎఫ్ లయన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు పి .శ్రీరాంరెడ్డి, కె.శ్రీనివాసరావు, క్లబ్ వైస్‌ప్రెసిడెంట్ కె.సూర్యనారాయణ రెడ్డి, జి.సత్యనారాయణ, క్లబ్ సభ్యులు వి.లక్ష్మారెడ్డి,ఎస్‌కే.యూసఫ్, వి.రమేశ్‌బాబు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినవి

నేను అనగా వేములపల్లి తేజేష్ కుమార్ తండ్రి: వేములపల్లి భాస్కర్‌రావు, గ్రామం: బీబీగూడెం, మండలం చివ్వేంల, జిల్లా సూర్యాపేట. నేను బీబీగూడెం నుండి బైక్ పై ప్రయాణిస్తుండగా మార్గమధ్యలో బీబీగూడెం శివారులో దస్తావేజు పోయినవి. దస్తావేజు నెం:1237/88 ఈ దస్తావేజు దొరికినవారు సెల్:9133958866,9502697305 నెంబర్లకు సమాచారం ఇవ్వగలరు.

కొమరబండ గ్రామంలో కాంగ్రెస్ జోరుగా ప్రచారం

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణ పరిధిలోని కొమరబడ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రచారం జోరుగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సంపేట రవి ఆధ్వర్యంలో భారీర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు మాట్లాడుతూ కోమర బండ గ్రామాన్ని మున్సిపాలిటీలో కలిపి ప్రజలను అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కొమరబండ గ్రామాన్ని గ్రామపంచాయతీగా మారుస్తామని, గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మధార్, అడ్వకేట్ కేఎల్ఎన్ ప్రసాద్,అడ్వకేట్ సంపెట సుధాకర్ పాల్గొన్నారు.

రైతులు ఆరబెట్టిన ధాన్యం తీసుకురావాలి

- తెలంగాణ సివిల్ సప్లై కమిషనర్ అనిల్‌కుమార్

నవతెలంగాణ-చివ్వెంల



రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలుకేంద్రాలకు తీసుకురావాలని తెలంగాణ సివిల్ సప్లై కమిషనర్ అనిల్‌కుమార్ అన్నారు.బుధవారం చివ్వెంల, చందుపట్ల, అక్కలదేవిగూడెం ధాన్యం కొనుగోలుకేంద్రాలను సందర్శించి, ధాన్యపు రాశులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 17 శాతం ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు.రైతులకు ఇబ్బందుల్లేకుండా తాగునీరు, కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు .ప్రతికొనుగోలు సెంటర్‌లో రెండు కాంటాలు ఉండాలన్నారు.రైతులు ధాన్యం తీసుకొచ్చిన వెంటనే వారి పేర్లను రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు.తర్వాత బాధ్యతంతా నిర్వాహకులపై ఉంటుందన్నారు.తూకాల్లో తేడా లేకుండా మిషన్లను ఎప్పటికప్పుడు చెక్‌చేసుకో వాలన్నారు.ట్రాన్స్‌పోర్టు ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలుకేంద్రాలకు లారీలను సకాలంలో పంపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జీఎం రాజిరెడ్డి, జేసీ వెంకట్‌రెడ్డి,డీసీఎస్ఓ మోహన్‌బాబు, డీఎం రాంపతి,ఏసీఎస్ఓ పుల్లయ్య, ఆర్ఐ నాగలక్ష్మీ, ఏఓ ఆశాకుమారి, సీఈఓ శ్యాంసుందర్‌రెడ్డి,ఏపీఎం రాంబాబు,కృష్ణారెడ్డి, సీసీలు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించే వారికే ఓటు వేయండి



- సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే నాయకులకే ఓటేసి గెలిపించాలని సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన మహనీయుల ఫ్రెండ్ ఫోరం రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గం సాగు తాగునీరు అందించేందుకు పెండింగ్లో ఉన్న నక్కలగడి పాలమూరు రంగారెడ్డి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఐదు రిజర్వాయర్లు సత్వరమే పూర్తి చేసి ఈ ప్రాజెక్టు లింకు కెనాల్ లో ఉన్న శ్రీశైలం సొరంగ మార్గమును పనులకు రూ.2 వేల కోట్లు కేటాయించి వెంటనే పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎద్దుల రిజర్వాయర్ నుంచి నీళ్ల పాలమూరు రంగారెడ్డి కి ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. ఉత్తర తెలంగాణ దక్షిణ తెలంగాణలుగా వివక్ష చూపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలన కొనసాగించడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ మునుగోడు నియోజకవర్గ చైర్మన్ మాల్గ యాదయ్య, మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఇంచార్జ్ ఎస్ఎఫ్ జాతీయ నాయకులు జిల్లా వెంకటేష్ మాదిగ మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ అధ్యక్షులు నారపాక అంజి,మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి నెల్లికంటిరాఘవేందర్ సీపీ(ఐ)ఎం మునుగోడు ఇంచార్జ్ బండా శ్రీశైలం, కోరే సాయిరామ్, బీసీ రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ల వెంకట ఉదయకృష్ణ, యాదవ సంఘం మునుగోడు మండల ఉపాధ్యక్షులు నెల్లికంటి రమేష్ యాదవ్, మునుగోడుఅగ్రకులాల పేదల నాయకుడు కొండూరు శేఖర్, అంబల రవి గౌడ్, నాగిళ్ల మారయ్య, డీఎస్సీ కూరపాటి లక్ష్మణ్, బీసీ విద్యార్థి నాయకులు మండల యాదగిరి,కున యాదయ్య, రెడ్డి మల్ల రాములు, పేపర్ రెడ్డి, గాదపాక సైదులు, నాంపల్లిఆంజనేయులు పాల్గొన్నారు.

ఎగ్జిట్ పోల్స్‌పై కేంద్ర ఎన్నికల సంఘం నిషేధం

- 7 నుండి 30 వరకు అమలు
- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ పై నిషేధం విధిస్తూ కేంద్ర ఎన్ని కల సంఘం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 126 %ూ% సబ్ సెక్షన్(1) ప్రకారం అధికారం ను ఉపయోగించి సబ్ సెక్షన్(2) ననుసరించి ఈ నెల నవంబర్ 7వ తేదీ ఉదయం 7 గంటల నుంచి నవంబర్ 30న సాయంత్రం 6.30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ పై నిషేధం విధించినట్లు తెలిపారు. ఎవరైనా వ్యక్తులు లేదా పార్టీలు ఎగ్జిట్ పోల్ నిర్వహించడం,ఫలితాల వివరాలను వెల్లడించడం,పత్రికల్లో ప్రచురించడం ,ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్లడం వంటివి నిషేధించి నట్లు తెలిపారు. ఉత్తర్వులను ఎవరు ఉల్లంఘించినా ఎల క్టోరల్ చట్టం ప్రకారం రెండేళ్ల వరకు జైలుశిక్ష, జరిమానా లేదా రెం డూ ఉంటాయని హెచ్చరించిందని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 126 1(బి) ప్రకారం సాధారణ ఎన్నికలలో పోలింగ్ ముగిసే సమయం నవంబర్ 30 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ముందు 48 గంటలు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నికల సమాచారం,ఒపీనియన్ పోల్స్,లేదా ఇతర పోల్ సర్వే ల ఫలితాలను ప్రదర్శించడం పై కేంద్ర ఎన్నికల సంఘం నిషేధం విధించినట్లు ఆయన ఈ ప్రకటన లో తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే ప్రజాసంక్షేమం

- బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం
- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్ఎస్‌తోనే ప్రజాసంక్షేమం సాధ్యమని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో బీజేపీనేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని, పదేండ్లలో సూర్యాపేట నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకు లందరూ తమ పార్టీ వైపు చూస్తుండడం అభినందనీయమని తెలిపారు.సీఎం కేసీఆర్ ప్రజాసంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఇందుకు నిదర్శనం 60ఏండ్ల అభి వృద్ధిని కేవలం పదేండ్లలో చేసి చూపెట్టడమేనన్నారు. తెలంగాణలో మూడో సారి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పాటవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. అంతకుముందు



నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం తుమ్మలపెన్‌పహాడ్‌కు చెందిన 105 మంది బీజేపీ నేతలు, కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి ఆహ్వానం పలికారు.చేరిన వారిలో ఎరగని ఉపేందర్‌గౌడ్, లింగయ్యగౌడ్, ఎల్లయ్య, లెనిన్, సందీప్ , వరికుప్పల వెంకటేష్, శ్రీకాంత్, వేణు లింగరాజు ,తిరుపయ్యలతో పాటు 105 మంది బీజేపీ నాయకులు ఉన్నారు.

'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం, యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం, లప్ప నాయక్ తండ, మల్లాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఈ ప్రచారంలో బీర్ల ఐలయ్యకు అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ ప్రచారంలో భాగంగా, బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అణచివేతకు గురయ్యాం, కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ప్రజలకు అర్థమైందన్నారు.తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైదాపురం సర్పంచ్ బీర్ల శంకరయ్య, ఉప సర్పంచ్ దుంబాల సురేఖ వెంకటరెడ్డి, మల్లాపురం మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ, ఎంపీటీసీ విజయ వీరయ్య, గౌడ మల్లయ్య, కర్రె ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నాయి బాబు, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి పులపాక వినయ్, యాదగిరిగుట్ట మాజీ పట్టణ అధ్యక్షుడు భరత్ గౌడ్, కౌన్సిలర్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బస్వాపూరం ప్రాజెక్టు వద్ద పనులను అడ్డుకున్న తిమ్మాపురం గ్రామస్తులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని బస్వాపూరం , బిఎన్ తిమ్మాపురం గ్రామ శివా రులో నిర్మాణంలో ఉన్న బస్వా పూరం ప్రాజెక్ట్ పనులు కొనసాగ కుండా వాహనాలను తిమ్మాపురం భూ నిర్వాసితులు బుధవారం అడ్డుకున్నారు . గ్రామంలో ఇండ్లు భూములు కోల్పో యిన ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బిఎన్ తిమ్మా పురం భూ నిర్వాసితులు ప్రాజెక్టు పనులు జరగకుండా వాహనాలను అడ్డుకొని నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిన్నపు లత రాజు, మాజీ ఎంపీటీసీ జిన్న మల్లేష్, వల్లందాస్ రాజు, పి శ్రీశైలం, ఉడుత వీరాస్వామి, తోటకూరి పాండు, వలందాస్ గండయ్య, నారయ్య, జిన్నా కృష్ణ పాల్గొన్నారు.



ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో కుంభం

- కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ -భువనగిరి రూరల్

ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు బీబీనగర్ మండలం జియాపల్లి తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మొదలుపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకి వివరించారు. అనంతరం బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు వీడి, పలువురు నాయకులు కాంగ్రెస్ లో చేరగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ బానోత్ వాల్యా నాయక్ , బానోత్ రమేష్, దారావత్ సురేష్, దారావత్ ప్రకాష్ , దారావత్ జేమ్లా, దారావత్ శివాజీ , వార్డ్ మెంబర్ కాట్రోత్ వెంకటేష్ , కాట్రోత్ బాలు, దారావత్ ప్రతాప్, మూడు రవి, దారావత్ రవి నాయక్, దారావత్ పాండు ,దారావత్ జాను, దారావత్ రామ్లు, దారావత్ మోతీరం నాయకదారావత్ శ్రీను లు ఉన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ 4 వ వార్డు మెంబర్, కార్యకర్తలు

భువనగిరి మండలంలోని కూనూరు గ్రామ బి ఆర్ ఎస్ వార్డు సభ్యులు,గొర్ల కాపర్ల సంఘం గ్రామ అధ్యక్షుడు వడి నాగరాజు, మండల వికలాంగుల సంఘం కార్యదర్శి వడ్లకొండ పాండు, కార్యకర్తలు గడసందుల వెంకటేష్,బుగ్గ కర్నాకర్ లు కాంగ్రెస్ పార్టీ భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు . వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పాతర్లపాడు గ్రామంలో హైటెన్షన్

- బీఎస్పీలో చేరిన సర్పంచ్ మల్లయ్య యాదవ్
- సర్పంచ్‌ను కిడ్నాప్ చేసేందుకు యత్నించిన మంత్రి వర్గీయులు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని పాతర్లపాడు గ్రామంలో హై టెన్షన్ నెలకుంది.పాతర్లపాడు సర్పంచ్ కేశబోయిన మల్లయ్య, అనుచరులు, మరికొంత మంది యాదవ సంఘం నాయకులతో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్ సమక్షంలో బుధవారం ఆ పార్టీలో చేరారు. ఈ విషయం తెలుసుకున్న ఆత్మకూర్ఎస్ ఎంపీపీ భర్త మర్ల చంద్రారెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణతో పాటు మరి కొంతమంది బీఆర్ఎస్ కార్యకర్తలు పాతర్లపాడు గ్రామానికి చేరుకొని సర్పంచ్ మల్లయ్యను కిడ్నాప్ చేసే ప్రయత్నం చేశారు.దీంతో వట్టెజానయ్యయాదవ్‌కు, గోపగాని వెంకటనారాయణకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది.తమ పార్టీ సర్పంచ్‌ను నువ్వు ఎలా బీఎస్పీలో చేర్చుకుంటావంటూ వట్టెపై వెంకటనారాయణ గొడవకు దిగారు.బీఎస్పీకార్యకర్తలు రావడంతో సర్పంచ్ మల్లయ్యను కారులో నుండి దించారు.అదే సమయంలో బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా అక్కడికి చేరుకోవడంతో సర్పంచ్ మల్లయ్య తాను బీఎస్పీలో చేరానని చెప్పడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు వెళ్లిపోయారు.



నామినేషన్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు :డీఎస్పీ

- 100 మీటర్ల పరిధిలో మార్కింగ్
- 5 గంటలపాటు వాహనాల దారి మళ్లింపు

నవతెలంగాణ-మిర్యాలగూడ



అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను వన్ టౌన్ సిఐ రాఘవేందర్, ఆర్డీవో కార్యాలయ డీఏఓ రాధ , తహసీల్దార్ హరిబాబుతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈనెల 3 నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానుండడంతో రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఇరువైపులా 100 మీటర్ల పరిధిలో మార్కింగ్ చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వాహనాల రాకపోకలను దారి మళ్లింపు చేయనున్నట్లు తెలిపారు. ఖమ్మం, కోదాడ, దాచేపల్లి దామరచర్ల నుంచి వచ్చే వాహనాలు బైపాస్ మీదుగా హనుమాన్ పేట నుంచి వెళ్లాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థి, ప్రతిపాదించే వారి వాహనాలను ఎన్నికల నియమ నిబంధన మేరకు అనుమతించనున్నట్లు తెలిపారు.రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డీఎస్పీ,సీఐలు , ఎస్సైలు, మహిళ ఎస్సైలు ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, పోలీస్ కానిస్టేబుల్, హోంగార్డులు పాల్గొంటారని తెలిపారు.

అనంతారం పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలో అనంతారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈఓ కే.నారాయణరెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా ప్రత్యేక క్లాసులకు హాజరుకావాలని, ఉపాధ్యాయులు విద్యను బోధించేటప్పుడు ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృతి చేసుకోవాలని సూచించారు. ఇప్పటినుంచి ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రతి సబ్జెక్టులోనూ 10 జీపీ రావాలని సూచించారు. విద్యార్థులకు ప్రత్యేక అభ్యాస కార దీపికలను అందజేసి , 100శాతం ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలహెచ్ఎం రంగరాజన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో వివిధ వార్డులకు చెందిన 130 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో 2వ వార్డ్ పానగల్ నుంచి 50 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్ బుర్రి రజిత యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి హస్తం కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గుండగోని యాదయ్య, కొప్పు సత్తయ్య, కొమ్మనబోయిన జానీ, హర్ష తదితరులు పాల్గొన్నారు.

17వ వార్డులో..

నల్లగొండ పట్టణం 17వ వార్డ్ ఆర్జాలబావి నుంచి 50 మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కుందూరు జలంధర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి హస్తం కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా 4వ వార్డ్ కేశరాజుపల్లికి చెందిన 30 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు స్థానిక కౌన్సిలర్ బోగరి ఆనంద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాసరెడ్డి, లెంకల రాంరెడ్డి,తీపిరెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మునుగోడు

రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు విక్రయించుకునేందుకు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు డి. ఎల్లయ్య ,వ్యవసాయ సహాయ సంచాలకులు నాబార్డు డిడిఎం వినయ్ కృష్ణ కోరారు. బుధవారం మండలంలోని సింగారం గ్రామంలో సాహిత రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రైతులను మోసం చేసేందుకు దళారులు బాగా వేసి ధాన్యమును కొనుగోలు చేస్తామని మాయమాటలు చెప్తే రైతులు విని దళారుచేతుల్లో మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. నరసింహ , సాహిత



రైతు మిత్ర గ్రూపు రామ్మూర్తి , రాంబాబు , డైరెక్టర్లు మల్లేష్ , మారేష్ , సుధీర్ రెడ్డి , గ్రామ రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా జీడయ్య



నవతెలంగాణ-దామరచర్ల

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గా దామరచర్ల కు చెందిన పగిడి జీడయ్య యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జీడయ్య యాదవ్ మాట్లాడుతూ తన నియమించడానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ , దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, ,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిప్రసాద్, ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా ఇన్చార్జి నాగు నాయక్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు దాసు, విజయ్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ ఎస్కే సద్దాం , మండల పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, ఎల్ వి ఎస్, బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, కుర్ర నాగరాజు యాదవ్, ఈశ్వర్, శంకర్, అంజి, మధు పాల్గొన్నారు.

చిట్యాలవాసికి ఫార్మసీ విభాగంలో డాక్టరేట్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణానికి చెందిన వలకీర్తి రమేశ్ కూతురు నర్మదకు ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా పార్మసీ విభాగంలో డాక్టరేట్ పట్టాను గవర్నర్ తమిళిసై, వీసీ ప్రొఫెసర్ రవీంధర్, పద్మశ్రీ శంతన్ నారాయణ చేతుల మీదుగా యూనివర్శిటి స్వాతకోత్సవంలో పొందినట్లు బుధవారం ఆమె తెలిపింది. ఆమె ఉస్మానియా యూనివర్సిటిలో ప్రొఫెసర్ రవీంద్రనాథ్ పర్యవేక్షణలో డాక్టర్ మురళీధర్ రేడ్డి సహకారంతో 'మెథడ్ డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ రిసిడీయ్యూల్ సాల్వెంట్స్ ఇన్ వేరియస్ డ్రగ్స్ యూసింగ్ హెచ్ఎస్ఓసీ టెక్' అనే అంశంపై చేసినట్టు తెలిపారు. ఆమె ఒకవైపు యూనివర్సిటీలో ఇన్ ఫార్మసీ విభాగంలో లెక్చరర్ గా పనిచేస్తూనే ఈ పట్టాను సాధించింది. డాక్టరేట్ పొందిన నర్మదను పలువురు అభినందించారు.

రైతులను ఇబ్బంది పెట్టకుండా కొనుగోళ్లు జరపాలి

నవతెలంగాణ-చిట్యాల

నిబంధనలు కనుగుణంగా రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా వేగంగా వరి ధాన్యం కొనుగోలు జరపాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. చిట్యాల పట్టణంలోనూ, మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, వ్యవసాయ విస్తరణ అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు.

టంగుటూరి సైదులుకు డాక్టరేట్ ప్రధానం

నవతెలంగాణ-నకిరేకల్

ఉస్మానియా యూనివర్శిటీ 83వ స్నాతోత్సవంలో నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన డాక్టర్ టంగుటూరి సైదులు ఉస్మానియ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ , ఏడొబ్ సీఈవో శంతన్ నారాయణ్ చేతుల మీదుగా పీహెచ్ డి కన్వోకేషన్ పట్టా పొందారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ తమిలిసై సౌందర రాజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నల్లగొండ జిల్లా అభ్యుదయ కవిత్వం ఒక పరిశీలన అనే అంశం ను డాక్టర్ దాశరదుల నర్సయ్య పర్యవేక్షణ లో పూర్తి చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన సైదులు పేపర్ బాయ్ నుండి పీహెచ్ డి వరకు తన ప్రస్థానాన్ని కొనసాగించి ప్రస్తుతం నాగార్జున ప్రభుత్వ కళాశాల లో పీజీ విభాగంలో అతిథి అధ్యాపకులు గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం, యువజన మండలి సభ్యులు అభినందించారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని పలు గ్రామాలలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. వట్టిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలు మారినా.. ఫ్లెక్సీల్లో ఫొటో మారలే



నవతెలంగాణ-చిట్యాల

నకిరేకల్ నియోజకవర్గంలో విచిత్రమైన రాజకీయాలకు నెలువుగా మారింది మరీ ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీలో విచిత్రమైన పోకడలకు చోటుచేసుకుంది బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలలో పార్టీ నుండి వెళ్లిపోయిన నాయకుల ఫోటోలు ఉండడం విచిత్ర పోకడలకు తావునిస్తుంది. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు నేతి విద్యాసాగర్ ఫోటోతో ఉన్న ఫ్లెక్సీ తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల పరిధిలోని గన్యా నాయక్ తండా, కొండమల్లేపల్లి, ఏపూరితండ చెన్నారం గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి 100 కుటుంబాలకు పైగా కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నేనా వత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, పీఏసీఎస్ చెర్మెన్ జాలే నరసింహారెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన రెడ్డి, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, కైసర్ ఖాన్, బక్కలయ్య ,రాజు, జగన్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

నేతి విద్యాసాగర్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల టౌన్

నకిరేకల్ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య మీద అసభ్య పదజాలంతో దూషించిన తెలంగాణ శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మెన్ నేతి విద్యాసాగర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. బుధవారం చిట్యాలలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెల్ల లింగస్వామి ,కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, మెండే సైదులు, జిట్ట చంద్రకాంత్ ,చిత్రగంటి ప్రవీణ్ రుద్రవరం యాదయ్య ఖమ్మంపాటి నరసింహ, కోనేటి ఎల్లయ్య, కొల్లోజు శ్రీనివాసులు పాల్గొన్నారు.

8న ఎంజీయూ 3వ స్నాతకోత్సవం

ముఖ్య అతిథిగా రానున్న గవర్నర్ తమిళిసై

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఉన్నత విద్యలో అత్యంత ఘనమైన 3వ స్నాతకోత్సవానికి ఎంజీయు సిద్ధమైంది. ఈ ఉత్సవాన్ని నవంబర్ 8న నిర్వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి బుధవారం తెలియజేశారు. విశ్వవిద్యాలయ పరిధిలో నిర్వహించే వివిధ కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 40 బంగారు పతకాలు మొదటిసారిగా 17 డాక్టరేట్ పట్టాలను అందించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డా తమిళిసై సౌందర్య రాజన్, ఉస్మానియా విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ఆచార్య ఎస్ రామచంద్రం ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. మొబైల్ ఫోన్లను ఇతర వీడియో సామాగ్రికి అనుమతి లేదని, అలానే వారివెంట చిన్న పిల్లలకు సైతం అనుమతి లేదని పరీక్షల నియంత్రణ అధికారి డా మిరియాల రమేష్ తెలియజేశారు.

కూసుకుంట్ల గెలుపు అభివృద్ధికి మలుపు

నవతెలంగాణ-చండూరు

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపే ఈ ప్రాంత అభివృద్ధికి మలుపుగా భావించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న అన్నారు. బుధవారం మండలంలోని కస్తాల గ్రామంలో ప్రభాకర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్మరబోయిన వెంకటేశం, మెరుగు అంజయ్య, యువజన నాయకులు జాల వెంకటేశం, ఆకారపు శ్రీకాంత్, జాల చిట్టిబాబు, గాదపాక జంగయ్య, గంటెకంపు దేవేందర్, గంటెకంపు ప్రేమ్ కుమార్, ఆమలూరి అశోక్ , ఆకారపు గణేష్, షేక్ జాంగిర్, జినుకల సూరి, భూతం వెంకటేశం,దాసరి శ్రీకాంత్, గంటెకంపు సతీష్, దాసరి సుధీర్, బొమ్మరబోయిన స్వామి, ఆకారపు వంశీ, దాసరి శ్రీను, ఖమ్మం పార్టీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

చెరువుగట్టు సబ్ స్టేషన్ నుండి కొత్త 11కేవ్ ఫీడర్ వేయుటకు 33 కేవీ నార్కట్‌పల్లి ఫీడర్ లో చెరువుగట్టు సబ్‌స్టేషన్‌కు నేడు (గురువారం) ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయము ఉంటుందని.సహాయక ఇంజనీర్ విద్యుత్ శాఖ. కె చంద్రశేఖర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు, చెరువుగట్టు, ఎల్లారెడ్డి గూడెం, షార్బాయిగూడెం, కొండపాక గూడెం వినియోగదారులు విషయాన్ని గమనించి సహకరించగలర నీ ఆయన కోరారు.

న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్



ఇటీవల నిర్వహించిన శ్రీనివాస రామానుజన్ నేషనల్ లెవెల్ ఒలంపియాడ్‌లో నకిరేకల్‌కు చెందిన న్యూ విజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు చెందిన 16 మంది విద్యార్థులు సెకండ్ లెవెల్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. అశోక్ కుమార్ తెలిపారు. పాఠశాలకు చెందిన ఎస్కే ఆఫ్షన్, కె హర్షిత్ రెడ్డి, ఎస్ కె రేహాన్, ఏ కృత్విక, కె హిమశ్రీ, కె లోహిత, పి సరస్వతి, పి రాజ్ కుమార్, ఎస్ కె మినహాజ్, జి విగ్నేష్, సి హెచ్ భరత్, ఎస్ శామ్యూల్ రాజ్, సిహెచ్ చంద్ర శ్రీ నందన్, జి వికాస్, ఏ అనిరుద్, ఎం నిషిత రాష్ట్రస్థాయిలో జరిగే ఫైనల్ లెవల్ కు ఎంపికైనట్లు తెలిపారు. ఫైనల్ లెవల్ కు ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.



ఘనంగా అడ్వకేట్ ప్రదీప్‌కుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మోతె

ప్రముఖ న్యాయవాది పొదిల ప్రదీప్‌కుమార్ జన్మదిన వేడుకలు మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డు గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన్ను కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రదీప్‌కుమార్ సతీమణి మాధవి ,కుమారుడు ధనుష్, న్యాయవాదులు కంచర్ల సతీష్‌కుమార్, దోరేపల్లి రమేశ్, స్నేహితులు మట్టిపల్లి సైదులు, బొర్రాజు మల్లయ్య, హనుమాన్‌సింగ్,సుజాత ,కొంపెల్లి హరీష్,గుండాల మల్లయ్య, పాలకూరి సైదులు, బత్తిని రామన్న, బూడిద లింగయ్య,కొమ్ము క్రాంతికుమార్,బత్తిని కనకయ్య,మూడు కృష్ణ,బొడ్డు రవి , కోల రవి, మండవ రాము, బొడ్డు వెంకట్, ప్రభాకర్ పాల్గొన్నారు.



తుంగతుర్తిలో స్కీములు కాదు.. స్కాములు నడుస్తున్నాయి

నవతెలంగాణ-తుంగతుర్తి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవినీతికి పాల్పడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షులు తెల్ల శ్రావణ్ కుమార్ అన్నారు.బుధవారం నియోజకవర్గ కేంద్రంలో సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.బీఆర్ఎస్ పాలనలో స్కీములు ఏమి లేవని.. అన్ని స్కాములే నడుస్తున్నాయని తెలిపారు. అవినీతి ప్రభుత్వాలను గద్దె దించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.అనంతరం సేవాదళ్ యంగ్ బీ గ్రేడ్ నియోజకవర్గ అధ్యక్షునిగా గంగాధరి శ్రీధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామకపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ కొండ రాజు ,పెద్దబోయిన అజయ్, ఉప్పుల రాంబాబు, హుస్సేన్, అబ్దుల్, సిద్ధిక్, అక్బర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో పోలీస్ కవాతు

నవతెలంగాణ-నూతనకల్

రానున్న ఎన్నికలలో నేపథ్యంలో గ్రామాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బుధవారం మండలకేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తుంగతుర్తి సీఐ బ్రహ్మం మురారి, ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంతంగా ఓటు హక్కులను వినియోగించు కోవాలన్నారు. గ్రామాలలో అల్లర్లు సృష్టించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గెలుపుపై క్లారిటీ ఇచ్చిన ప్రజాఆశీర్వాద సభ

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో మంగళవారం జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాదసభకు ఊహించిన రీతి కంటే ఎక్కువ జనం హాజరయ్యారని, కనీసం లక్ష మంది సభకు హాజరయ్యారని, దీంతో తన గెలుపుపై క్లారిటీ వచ్చిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.సభకు వచ్చిన ప్రజలను చూసినట్టయితే తాను అత్యధిక మెజార్టీతో గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు.గతంలో తాను గెలిచిన ఉపఎన్నిక కంటే కూడా ఈ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వస్తుందన్నారు. నియోజక వర్గంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. ప్రజాఆశీర్వాద సభ విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.



అదేవిధంగా పెద్దఎత్తున పాల్గొన్న ప్రజలకు కూడా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి,పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల సమావేశ మందిరంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇప్పటివరకు పార్టీ బలోపేతానికి కృషి చేశానని, తనకు సహకరించిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు మాట్లాడుతూ నాగిరెడ్డి కాంగ్రెస్ సీటు కోసం తీవ్ర ప్రయత్నం చేశారు.భర్త భార్యకు సీటు ఇవ్వరని తలచి నాగిరెడ్డి కాంగ్రెస్ తరపున ప్రచారం నిర్వహించారన్నారు. అన్ని మండలాలలో నాగిరెడ్డి ప్రజలకు అనేక సహాయ సహకారాలు చేశారని తెలిపారు.అందరం కలిసికట్టుగా ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి గెలుపునకు కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్తవరపు పాండురంగారావు ,యుగంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-మద్దిరాల

తెలంగాణ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను బూత్ కమిటీ సభ్యులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ఏ రజాక్ తెలిపారు.బుధవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆదేశానుసారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మద్దిరాల మండలం నుండి భారీ మెజారిటీ వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, రైతుబంధు సమితిమండల కో ఆర్డినేటర్ ఆకుల ఉప్పలయ్య, జిల్లా నాయకులు గుడ్ల వెంకన్న,మండల కోఆప్షన్ సభ్యులు హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి నిరోధకులకు గుణపాఠం చెప్పండి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ప్రగతి విరోధకులకు ఎన్నికల్లో సరయిన గుణపాఠం చెప్పేందుకు తెలంగాణా ప్రజలు సన్నద్ధమౌతున్నారని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పేర్కొన్నారు.



అధికారాన్ని అనుభవించినంత సేపు అనుభవించి ఎన్నికల సమయంలో ప్రగతి విరోదకుల చెంతకు చేరిన వారిని ప్రజలు ఎవగించుకుంటున్నారని ఆయన అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని 22,13,14 వార్డులలో జరిగిన ఎన్నికల సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా మహిళలు గుక్కెడు నీళ్ల కోసం కోసేడు దూరం నడిచి అరిగోస పడ్డారని ఆయన చెప్పారు. అటువంటి దుర్భర పరిస్థితులను గమనించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ పథకం తో ఇంటింటికీ మంచి నీరు సరఫరా చేశారన్నారు. ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజల ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రజలను వంచన చేస్తుందన్నారు. చైతన్యాన్ని పుణికి పుచ్చుకున్న నల్లగొండ ప్రజానీకం మరొకసారి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, కౌన్సిలర్ ఊట్కూరు వెంకటరెడ్డి, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్యదర్శి సంధినేని జనార్దన్ రావు,మాజీ కౌన్సిలర్, లతీఫ్, వార్డ్ ఇంచార్జ్ శంషుద్దీన్, నూరుద్దీన్, వార్డ్ ఇన్చార్జి బీపంగి యాదయ్య, బీపంగి కిరణ్ పాల్గొన్నారు.

బహిరంగంగా మద్యం తాగడం నేరం

- న్యూసెన్స్ యాక్టు కేసులు తప్పవు
- శివారు ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలపై నిఘా
- అసాంఘీక కార్యకలాపాలపై పోలీసు వారికి సమాచారమివ్వాలి
- ఎస్పీ రాహుల్‌హెగ్డే



నవతెలంగాణ-సూర్యాపేట

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నేరమని, సమాజంలో సామాజిక బాధ్యత లేకుండా ప్రవర్తిస్తే పట్టణ న్యూసెన్స్ కేసులు తప్పవు అని, ఇలాంటి వారిపై మూడు నెలలుగా 1350 కేసులు నమోదు చేశామని ఎస్పీ రాహుల్ హెగ్డే బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పట్టణ, మండల శివారు ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలపై నిఘా కట్టుదిట్టం చేశామని తెలిపారు.పాఠశాలలో మద్యం సేవించడం అత్యంత నేరమన్నారు.మద్యం తాగడం, పార్టీలు నిర్వహించడం, జూదం లాంటి వాటిని కట్టడి చేస్తున్నామని పేర్కొన్నారు.ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా జిల్లా కేంద్రం శివారులు, హైవే రహదారులు, గ్రామీణ రోడ్లు, దాబాలు, కల్వర్ట్స్, పాడు పడ్డ బంగ్లాలు, పాత బస్ షెల్టర్స్, పాఠశాల ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలలో మద్యం తాగుతున్న వారిని పట్టుకొని వారిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. బహిరంగా ప్రదేశాల్లో మద్యం తాగి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని హెచ్చరించారు.నెల రోజులుగా జిల్లాలో 350కి పైగా కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి ఫైన్ వేయడం వేశామన్నారు.బహిరంగ ప్రాంతాల్లో నిఘా పెంచడమే కాకుండా, ప్రత్యేక రూట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించినా, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా వెంటనే స్థానిక పోలీసు వారికి, 100 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

టీడీపీ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మొక్కవోని ధైర్యంతో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని టీడీపీ హుజూర్‌నగర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నేరేడుచర్ల పట్టణంలో బుధవారం నిర్వహించారు.సమావేశానికి సీనియర్ నాయకులు పాల్వాయి రమేష్ అధ్యక్షత వహించారు.మొక్కవోని ధైర్యంతో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి వారు సూచించిన విధంగా హుజూర్‌నగర్ నియో జకవర్గ అసెంబ్లీ పరిధిలోని అన్ని గ్రామాల పార్టీ కార్యకర్తలు కట్టుబడి పనిచేయా లన్నారు.ఈ సమావేశంలో పొను గోటి జంగా రావు, ఇంజమూరి వెంకటయ్య, బెల్లంకొండ రామజోగి, షేక్ అలీ, నేలపట్ల అంజయ్యగౌడ్, పాతకోటి లింగారెడ్డి, పోలగాని సురేష్‌గౌడ్ , పచ్చిపాల వెంకన్న యాదవ్ , తిరుమలగిరి గోవింద్ , రావిరాల లింగయ్య , కొనక?ంచి సైదులు ,



నెమ్మాది సుందరయ్య, వెంకట్రామ్ నాయక్ , బొగ్గవరపు వీరభద్రరావు పాల్గొన్నారు.

విప్లవోద్యమంలో ప్రాణాలర్పించిన అమరులు చిరస్మరణీయులు

నవతెలంగాణ -ఆలేరుటౌన్
భూమి భుక్తి దేశ విముక్తి కోసం దున్నేవానికి భూమి దక్కాలని సమసమాజ స్థాపన కోసం పీడిత ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రాణాలర్పించిన అమరులు చిరస్మరణీయులని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల. బిక్షపతి అన్నారు.ఆలేరు పట్టణంలో బుధవారం న్యూ డెమోక్రసీ కార్యాలయంలో నవంబర్ 1నుండి 9వరకు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని మామిడాల సోమయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. కార్యాలయం ముందు సంతాప సూచికంగా జెండాను ఎగురవేసి, అమరులకు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం పోరాడుతున్న విప్లవకారులను రాజ్యం ఎన్కౌంటర్ల పేరిట అనేక మందిని హత్య చేసిందన్నారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ డివిజన్ కార్యదర్శి, ఈక్కిరి. సహదేవ్, ఏఐకే ఎంఎస్ జిల్లా అధ్యక్షులు కె.అడవయ్య, మామిడాల. సోమయ్య , ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గడ్డం. నాగరాజు, నాయకులు పంజాల. మురళి, శ్రీశైలం, మారుజోడు. సిద్దేశ్వర్, ఎలగందుల. సిద్దులు, టంగుటూరు సర్పంచ్ సమరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



'కార్మికులకు అండగా నిలిచే పార్టీ వైపే నిలబడతాం'



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్
నిర్మాణరంగంలో పనిచేసే శ్రమజీవుల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ వెంట నిలుస్తామని భవన నిర్మాణ కార్మిక సీఐటీయూ అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ అన్నారు.బుధవారం స్థానిక ఆసంఘం కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు శీలం వేణు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్యసమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను ఊడిగం చేయుటకు ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్, కార్మిక చట్టాల రద్దు, ఉచిత హామీలు ఇచ్చే పార్టీలని బొంద పెడతామని హెచ్చరించారు.సామ్రాజ్యవాద శక్తుల అండతో గాజాపై ఇజ్రాయిల్ దేశం కొనసాగిస్తున్న ఘోరమైన మారణకాండను ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చల్లా జై కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పతల వెంకన్న మండల ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తఫా, టౌన్ అధ్యక్షులు శీలం వేణు, టౌన్ ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న , కంచుపాటి రాంబాబు, తమ్మిశెట్టి రాములు, పల్లపు రామకృష్ణ ,నకిరేకంటి అంజయ్య, అశోక్, మేళ్లచెరువు సాయి, సూర్యనారాయణ చారి, రాకేష్ ,మధు, నాగుల్ మీరా, వీరనాగేశ్వరరావు, ములకలపల్లి పద్మ, వేముల నాగమ్మ ,శాంతయ్య, వెంకట నరసయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒకేసారి ముగ్గురు కుటుంబ సభ్యులకు పీహెచ్‌డీ

నవతెలంగాణ-చండూరు
నిన్న సాయంత్రం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పిహెచ్.డి.పట్టాలు అందుకున్నారు. చండూరు మున్సిపాలిటీ, అంగడిపేటకు చెందిన డా.ఐ.రమాదేవి, డా.నిర్మలానందం, డా.చిదానందం ఈ ఘనతను సాధించారు. వీరి అగ్రజుడు డా.ఐ.సచ్చిదానందం కూడా పన్నెండేళ్ళ క్రితం ఇదే యూనివర్సిటీ నుండి పిహెచ్.డి సాధించారు. దీంతో ఈ కుటుంబానికి చెందిన నలుగురు తోబుట్టువులు డాక్టరేట్లు పొందిన అరుదైన రికార్డును నెలకొల్పారు. రమాదేవి ఆంధ్రమహాభారతం-వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై పరిశోధనను కొనసాగించారు. డా.ఐ.నిర్మలానందం చండూరు సాహితీ మేఖల-సాహిత్యసేవ అనే అంశంపై పరిశోధించారు. డా.చిదానందం పెన్నా శివరామకృష్ణ సాహిత్య అధ్యయనం అనే అంశంపై పరిశోధించారు. ఈ ముగ్గురికి ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య రవీందర్ నిన్న పిహెచ్.డి పట్టాలు అందించి అభినందించారు.





ఘనంగా ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి
ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయనకు శాలువాతో పూలమాలతో శుభాకాంక్షలు తెలిపారు. కేకు కేకు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి జెడ్పీటీసీకోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశం.సింగల్ చైర్మెన్ కందాడి భూపాల్ రెడ్డి మున్సిపల్ చైర్మెన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాసు, వైస్ చైర్మెన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ గుండు మధు, సామల మల్లారెడ్డి,అఖిల బలరాం తదితరులు పాల్గొన్నారు

15న వ్యాసరచన వర్క్ షాపు

నవతెలంగాణ-భువనగిరి
ఈనెల 15వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు స్థానిక జీనియస్ హై స్కూల్ ఆవరణలో వ్యాసరచన వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు సెక్యులర్ రైటర్స్ ఫోరం సమూహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాసరచన వర్క్ షాపు నిర్వాహకులుగా ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే , ఎన్. వేణుగోపాల్ (వీక్షణం ఎడిటర్), ప్రముఖ రచయిత ఏకే ప్రభాకర్ హాజరవుతారని తెలిపారు.వ్యాసరచన వర్క్ షాప్‌కు హాజరు కావాలనుకుంటున్నవారు- 8919120256లేదా 9705755713లేదా 8096677255 నెంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.



కూలి చేసిన చేతికి పీహెచ్‌డీ పట్టా



నవతెలంగాణ-నార్కట్‌పల్లి
మండల పరిధిలోని ఏనుగులదోరి గ్రామానికి చెందిన మహేశ్వరం శోభన్ బాబు గ్రామీణ ప్రాంతంలో విద్యనభ్యసించి ఉన్నత చదువుల కోసం కూలిచేసి పట్టుదలతో ముందుకుసాగి ప్రతిష్ఠాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాను సాధించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో సోషియాలజీ (సామాజిక శాస్త్రం)ఎంఏ పూర్తి చేసి 'రోల్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ స్కీం ఎన్ హాస్మెంట్ ఆఫ్ ఉమెన్ అండ్ చైల్డ్ హెల్త్ స్టేటస్ ' అంశం పై పరిశోధన చేసినందుకు గాను ఆయనకు పీహెచ్‌డీ పట్టా (డాక్టరేట్) ను మంగళవారం రాత్రి ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 83వ స్నాతక ఉత్సవంలో అడప్ సీఈవో శాంత స్ నారాయణ ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య రవీందర్ యాదవ్ చేతుల మీదుగా అందుకున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మర్రిగూడ
మండల పరిధిలోని యరగండ్లపల్లి గ్రామంలో బుధవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ-సెర్ప్ (ఐకెపి) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు, ఇన్చార్జ్ తాసిల్దార్ తారకరామన్ యయస్ఓటీలు డి.గీత, శాంతి, వి.ఓ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపియం సంకు హరి, ఏవో హేమలత, సీసీలు శ్రీశైలం, భారతమ్మ, నర్సింహ, కిషన్, ఏఈఓ, వివోఏలు శోభ, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-పెద్దవూర
దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తకోట ప్రభాకర్ రెడ్డిపై జరిగిన కత్తిదాడిని నిరసిస్తూ పెద్దవూర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, ఆ పార్టీ అధ్యక్షులు జటావత్ రవి నాయక్, టిఆర్ఎస్కే షేక్ బషీర్, ఎస్కే అబ్బాస్, ప్రధాన కార్యదర్శి ముని రెడ్డి, బోయ నరేందర్ రెడ్డి, సర్పంచ్ నడ్డి లింగయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకర్ ఎంపీటీసీ శ్రీరాములు, బాలాజీ నాయక్, రమావత్ శంకర్ నాయక్, వినోద్ నాయక్, సర్పంచ్లు బాణావత్ శంకర్ నాయక్, కృష్ణ, బాలవద్ది రాజు, శ్రీనివాసచారి, శంకర్ నాయక్, ఉన్నారు.

చండూరు : మెదక్ పార్లమెంటు సభ్యులు ప్రస్తుత దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గారిపై జరిగిన హత్యాయత్నాన్ని నిరసిస్తూ నిందితులను కఠినంగా శిక్షించి అందుకు ప్రేరేపించిన కాంగ్రెస్ పార్టీపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ చండూరు మండల మరియు పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో కే. దామోదర్ రావుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, బూతరాజు దశరథ, బీఆర్టీయు జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, కొండ్రెడ్డి యాదయ్య, గండూరి నగేష్, సంగేపు శ్రీనివాసులు, ఇరిగి రామకృష్ణ, కామిశెట్టి ఆంజనేయులు, కోటి చంద్రశేఖర్, వెంకటేశం పాల్గొన్నారు.



దోపిడీ లేని సమాజ స్థాపన కోసం పోరాటం

నవతెలంగాణ-మునుగోడు
దోపిడీ లేని సమాజ స్థాపన కోసం కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఏఐటీయూసీ అని సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జనరల్ బాడీ సమావేశంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నవంబర్ 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కార్మికులు ఒక్కటై అవినీతిపరులకు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని నిజమైన నికారసుగా కార్మికుల పక్షాన నిలబడే నాయకున్ని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలాద్రి , భీమనపల్లి స్వామి , ఏర్పు నరసింహ , నగేష్ , హుస్సేను దొమ్మాటి గిరి , దసరాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులు మద్దతు ధర పొందాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి
వరి ధాన్యం పండించిన రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఏడిఏ శ్రీలక్ష్మి అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి రైతు సహకార సంఘం కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిన్న అడిచర్లపల్లి, పెల్లిపాకల గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి రైతు కూడా కొనుగోలు కేంద్రాలకు వచ్చేటప్పుడు రైతు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ వంటి పేపర్లను తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకన్న ,మానిటరింగ్ ఆఫీసర్ సైదులు, ఏఈఓ సురేష్, అనంతలక్ష్మి, సీఈవో పల్ల తిరుపతిరెడ్డి, పాపిరెడ్డి, ఆర్ మధు నాయక్, కృష్ణయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

కుంభంను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి
మరోసారి మోసం చేసే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రేవనపల్లి భీమనపల్లి కాంగ్రెస్ అధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రినరసింహారెడ్డి జగన్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి గడ్డ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రావుల అనిల్ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

